ఎనస్తీషియా విద్యార్థులకు అధిక డ్యూటీలు విరమించాలి

బందెల నాసర్ జీ

విశాలాంధ్ర-గుంటూరు : పారా మెడికల్ డిప్లొమా ఆఫ్ ఎనస్తీషియా విద్యార్థులకు అధిక డ్యూటీలు విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గుంటూరు వైద్య కళాశాలలో చదువుతున్న డిప్లొమా ఆఫ్ ఎనస్తీషియా విద్యార్థులు సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాసర్ జీ మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు పారా మెడికల్ బోర్డు నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకే కళాశాల నిర్వహించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ప్రాక్టికల్స్ పేరుతో పారామెడికల్ బోర్డు నిబంధనలు ఉల్లంఘిస్తూ గత ఏడు నెలలు నుంచి 30 గంటల పాటు కనీసం భోజన సదుపాయం కల్పించకుండా విద్యార్థులతో అశ్రీధికారికంగా ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీ చేయిస్తున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగస్తుల కొరత కారణంగా వీరితో వెట్టిచాకిరి చేయించడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ సెలవు దినాల్లో కూడా డ్యూటీలు చేయిస్తూ మానసికంగా ఒత్తిడికి గురిచేస్తున్నారన్నారు. ప్రిన్సిపల్‌ను కలిసిన ఎటువంటి న్యాయం జరగలేదని వాపోయారు. గత నెల కాలంలో అనేకమార్లు విద్యార్థులు తల్లిదండ్రులు ప్రిన్సిపల్‌ను కలిసి తమ బిడ్డలను ఒత్తిడి చేయవద్దని పారా మెడికల్ బోర్డు నిబంధనల ప్రకారమే తమ బిడ్డలకు క్లాసులు, ప్రాక్టికల్స్ నిర్వహించమని కోరినా స్పందించకుండా నెల రోజులు నుంచి కాలయాపన చేస్తున్నారని వాపోయారు. స్పందించిన జేసీ అక్కడే ఉన్న గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను పిలిపించి విద్యార్థులకు న్యాయం చేసే విధంగా 24 గంటల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారని నాసర్ జీ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, సాంబ, నాగరాజు, గోపి, అనూష, ఆనంద్, మౌనిక, దీప్తి, పవన్, విజయ్ రాజు, గోపి రాజు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

వీఓఏల నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర-పొన్నూరు : మండల పరిషత్ కార్యాలయం దగ్గర సోమవారం డాక్టర్ వైఎస్సార్ కాంతి పథం యాని మేటర్స్(వీఓఏ)ల నిరసన కార్యక్రమాన్ని ప్రదర్శించారు. కనీస వేతనం రూ.25 వేలతో పాటు ఇన్సూరెన్స్ సౌకర్యం, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దండా లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి నిమ్మకూరు రమేష్ పాల్గొని ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏపీవో గోపికు వినతిపత్రం ఇచ్చారు.

పలువురికి మాజీ ఎమ్మెల్యే నివాళి

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణం 29వ వార్డుకు చెందిన సీనియర్ పత్రిక విలేకరి భాషా(జ్యోతి భాషా) కుమారుడు కమల్ భాష(27) అనారోగ్య కారణంగా సోమవారం మృతి చెందారు. అలానే 10వ వార్డుకు చెందిన టీడీపీ నేత అడపా దుర్గారావు(65) అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సోమవారం వారి గృహాలకు వెళ్లి పార్థివదేహాలను సందర్శించి పూలమాలలతో నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

గెలాక్సీ జెడ్ ఫ్లిప్5, జెడ్ ఫోల్డ్5 విక్రయాలు ప్రారంభం

గుంటూరు: శామ్‌సంగ్ 'మేడ్ ఇన్ ఇండియా' ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు గెలాక్సీ జెడ్ ఫ్లిప్5, జెడ్ ఫోల్డ్5 విక్రయాలు ప్రారంభం అయ్యాయి. గెలాక్సీ జెడ్ ఫ్లిప్5, తన సరికొత్త ఫ్లెక్స్ విండోతో అల్టిమేట్ పాకెట్ చేయదగిన సెల్ఫ్ ఎక్స్‌ప్రెషన్ పరికరం కాగా, జెడ్ ఫోల్డ్5 అనేది పెద్ద స్క్రీన్‌తో అల్టిమేట్ పవర్‌హౌస్‌గా వినియోగదారులకు సాటిలేని ఫోల్డబుల్ అనుభవాలను అందిస్తుంది. ఇప్పుడుగెలాక్సీ జెడ్ ఫ్లిప్5, జెడ్ ఫోల్డ్5 రెండింటికీ భారతదేశంలో చక్కని డిమాండ్‌ను చూశాయి. మొదటి 28 గంటల్లో ఒక లక్ష మంది వినియోగదారులు స్మార్ట్‌ఫోన్‌లను ముందస్తుగా బుక్ చేసుకున్నారు. శామ్‌సంగ్ ఐదవ తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లకు దృఢమైన డిమాండ్ అనేది ఈ కేటగిరీలో భారతీయ వినియోగదారుల పెరుగుతున్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది.

పురందేశ్వరిని కలిసిన సాంబశివరావు

విశాలాంధ్ర-గుంటూరు : బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సోమవారం ఉదయం వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్ నుంచి విజయవాడ వెళ్తూ గుంటూరు రైల్వే స్టేషన్‌లో దిగి రోడ్డు మార్గాన వెళ్తున్న సందర్భంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చందు సాంబశివరావు గుంటూరు రైల్వే స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చమిచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు అప్పిశెట్టి రంగా, రాచుమల్లు భాస్కర్, రాష్ట్ర మీడియా కో కన్వీనర్ వెలగలేటి గంగాధర్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఐటీ కన్వీనర్ కృష్ణమోహన్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ దండమూడి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి మృతి తీరని లోటు

విశాలాంధ్ర-గుంటూరు : డీటీఎఫ్(డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్) వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్ లక్ష్మారెడ్డి మృతి ఉపాధ్యాయ, పౌర ప్రజాస్వామిక ఉద్యమాలకు తీరని లోటని టీడీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నరహరి, ఎన్వీ రమణయ్యలు ఒక ప్రకటనలో తెలిపారు. గత 5 దశాబ్దాలుగా ఉపాధ్యాయ ఉద్యమంతో బాటు అనేక పౌర, ప్రజాస్వామిక ఉద్యమాలలో లక్ష్మారెడ్డి క్రియాశీలక భాగస్వామి అయ్యారని గుర్తుచేశారు. డీటీఎఫ్ రాష్ట్ర కమిటీ లక్ష్మారెడ్డి మృతికి తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తుందన్నారు. లక్ష్మారెడ్డి అంతిమయాత్ర 22న ఉదయం 10 గంటలకు గుంటూరు నగరంలోని నగరాలు సెంటర్ నుంచి ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు.

రేపటి నుంచి గ్రామాల్లో ఆధార్ క్యాంపులు

విశాలాంధ్ర-పొన్నూరు : మండలంలో రేపటి నుంచి వివిధ గ్రామాలలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తారని పొన్నూరు మండల ఎంపీడీవో శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. బ్రాహ్మణ కోడూరు, మామిళ్ళపల్లి, కొండమూడి, పెదపాలెం గ్రామంలో 22, 23 తేదీలలో చింతలపూడి, కట్టెంపూడి, మన్నవ, మునిపల్లె గ్రామాలలో 24, 25 తేదీలలో ఆధార్ క్యాంపును గ్రామ సచివాలయాలలో నిర్వహించబడునని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సుపరిపాలన దిశగా రూపాంతర సదస్సులు

విశాలాంధ్ర-గుంటూరు : ఆంధ్రప్రదేశ్ సుపరిపాలన దిశగా రూపాంతరం అనే అంశంపై ఈ నెల 22వ తేదిన శ్రీకాకుళం, 23న పాడేరులో సదస్సులు జరుగనున్నాయని వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరం, అవర్ స్టేట్ అవర్ లీడర్ వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సదస్సులకు ముఖ్యఅతిథిగా మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుతో పాటు వివిధ రంగాల నిపుణులు పాల్గొంటారని చెప్పారు.

ఎన్ఆర్ఐ పొదిల ప్రసాద్‌కు మాతృవియోగం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రవాసాంధ్రుడు, గుంటూరు ప్రభుత్వ వైద్యశాల మిలీనియం బ్లాక్ నిర్మాత డాక్టర్ పొదిల ప్రసాద్ మాతృమూర్తి పొదిల హైమావతి(80) సోమవారం గుంటూరులో మృతి చెందారు. డాక్టర్ ప్రసాద్ స్వగ్రామం సత్తెనపల్లి మండలం ఫణిదంలో మంగళవారం అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఏడాది క్రితం ప్రసాద్ తండ్రి రత్తయ్య మృతి చెందారు. హైమావతి మృతికి పలువురు వైద్యులు, ప్రవాసాంధ్రులు, రాజకీయ ప్రముఖులు సంతాపం తెలిపారు.

నిరవధిక నిరాహార దీక్షలు చేస్తాం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : తాము 2018లో సాంఘిక బహిష్కరణకు గురయ్యామని, నాలుగు సంవత్సరాలుగా బహిష్కరణ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేయలేదని, డాక్టర్ గోళ్ళమూడి రాజు సుందర్ బాబు నేతృత్వంలో జరిగిన పోరాట ఫలితంగా, గుంటూరు ఎస్సీ ఎస్టీ ప్రత్యేక కోర్టులో పిటిషన్ వేసిన నేపథ్యంలో ప్రత్తిపాడు పోలీసులు క్రైమ్ నెంబర్ 260 /2022ని నమోదు చేశారని, కేసులో 300 మందికి పైగా బాధితులు ఉన్నారని వారి లిస్ట్‌ను కూడా కోర్టుకు సమర్పించామని, కోర్టు పిటిషన్‌లో పిటిషనర్లుగా ఉన్న వారికే జిల్లా కలెక్టర్ 25 శాతం ఎఫ్ఐఆర్ దశలో జీవో నెంబర్ 95 ప్రకారం మంజూరు చేశారని, మిగిలిన 300 మందికి పైగా బాధితులకు మంజూరు చేయక అన్యాయం చేశారని దళితులు అన్నారు. దీనిపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేయగా, కోర్టుకి రాకుండా సరైన సమాధానం చెప్పకుండా బాధితులకు అన్యాయం చేస్తున్నారని, ప్రభుత్వ ప్లీడర్‌పైన చర్యలు తీసుకోవాలంటూ ఈ నెల 24నుంచి నిరవధిక నిరాహార దీక్షలు చేయనున్నట్లు బాధిత కమిటీ నాయకులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఉద్దేశించి ఓ నోటీసును మండల తహశీల్దార్ సిద్ధార్థకు అందించారు.

హైస్కూలులో అటల్ టింకరింగ్ ల్యాబ్ ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి, ఐతానగర్ ఎన్.యస్.యస్.యం. హైస్కూలులో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను 1వ వార్డు కౌన్సిలర్ గద్దేటి సురేంద్ర ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎన్.యస్.యస్.యం. హైస్కూలులో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేశామని గద్దేటి సురేంద్ర అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులను నియోటెరిక్, ఇన్నిలేటర్లుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ఈ ల్యాబ్‌ను ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఊహాశక్తి పెంపొందించే దిశగా ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందని చెప్పారు. డిజైన్, మైండ్‌సెట్, వివిధ రకాల సెన్సార్లు, 3డి ప్రింటర్స్, ఎలక్ట్రానిక్ డెవలప్‌మెంట్‌కు సంబంధించిన టూల్స్, టెలిగ్రాఫ్, విద్యార్థులందరికీ ఎంత ఉపయోగమో తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజకిషోర్ సైన్స్‌ల్యాబ్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. టీచర్స్ శర్మ, ఆదిలక్ష్మి, రాజు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్, ప్రసాద్, రాయన్న అస్మతీతున్నీసా పాల్గొన్నారు.

కాశయ్యకు పార్టీ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఎయిమ్స్ హాస్పిటల్లో ఆపరేషన్ చేయించుకొని డిశ్చార్జ్ అయి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ మంగళగిరి నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్యను సోమవారం సీపీఐ నాయకులు నాగళ్ళ వెంకట్రావు(బాబు), షేక్ కరీముల్లా, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, సీపీఎం నాయకులు మున్నంగి చలపతిరావు, టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, ఎస్సీ సెల్ గుంటూరు పార్లమెంట్ కార్యదర్శి బెజ్జం రామకృష్ణ(ఆర్కే) పరామర్శించారు. ఈ సందర్భంగా కాశయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ధైర్యం చెప్పారు.

పరిపాలన సౌలభ్యానికే సచివాలయ వ్యవస్థ

విశాలాంధ్ర-తాడికొండ : ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ తెచ్చిందని జడ్పీ చైర్‌పర్సన్ హేన్ని క్రిస్టినా అన్నారు. రావెల గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రిస్టినా మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సందర్భంలో అనేక సమస్యలు ఆయన దృష్టికి రావడం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలోనే పరిపాలన సౌలభ్యం కోసం సచివాలయ వ్యవస్థను తీసుకురావటం జరిగిందన్నారు. ఏ సర్టిఫికెట్ కావాలన్నా సులభంగా సచివాలయం ద్వారా పొందవచ్చని తెలిపారు. గతంలో ప్రతి పనికి కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగే పరిస్థితి ఉండేదన్నారు. నేడు ఆ దుస్థితి లేదన్నారు. సచివాలయం ద్వారా అవినీతి రహిత పాలన అందిస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిమటా పూర్ణచంద్రరావు, ఎంపీడీవో అత్తోట దీప్తి, సర్పంచ్ రావెల శైలజ, గ్రామస్తులు పాల్గొన్నారు.

జేసీఎస్ కన్వీనర్లదే కీలక పాత్ర

విశాలాంధ్ర-తాడికొండ : రానున్న ఎన్నికలలో జేసీఎస్ కన్వీనర్లది కీలక పాత్ర అని వైసీపీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త కత్తెర సురేష్ కుమార్, నియోజకవర్గ పరిశీలకులు బత్తుల బ్రహ్మారెడ్డి అన్నారు. సాయిబాబా మందిర ఆవరణలో సోమవారం జేసీఎస్ కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జేసీఎస్ కన్వీనర్ల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వారికి రూ.10 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించిందన్నారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు గౌరవం ఉంటుందన్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా 33 లక్షల మందికి ఇళ్ల స్థలాలను ఇవ్వటం జరిగిందన్నారు. అలాగే రాజధానిలో సైతం 51 వేల మందికి ఇళ్ల స్థలాలను ఇవ్వటం జరిగిందని గుర్తు చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వటం ఇష్టం లేని తెలుగుదేశం పార్టీ న్యాయస్థానాలను ఆశ్రయిస్తుందని మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వం ఏనాడైనా పేదల ప్రయోజనాలను పట్టించుకుందా అంటూ నిలదీశారు. కార్యక్రమంలో జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన సూపరింటెండెంట్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్‌కుమార్ మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడును భాష్యం కళాశాలలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జీజీహెచ్ అభివృద్ధి కోసం అనేక మంది దాతలు ముందుకు వస్తు న్నారని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. రొగులకు అందుతున్న సేవల గురించి వెంక య్యనాయుడు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మరింతగా సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఉమాజ్యోతి పాల్గొన్నారు.

నేటి ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గుంటూరు : మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 22వ తేదిన సీడీఎంఏ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. గుంటూరు నగరంలోని నెహ్రూనగర్ శానిటేషన్ వార్డు వద్ద సోమవారం ఆయన మున్సిపల్ కార్మికులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేస్తానని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ నేడు అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచిన ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఈ నేపథ్యంలో డ్రైవర్లు, డ్రైనేజి తదితర ఇంజనీరింగ్ విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు రూ.6 వేలు విడుదల చేయాలని, ఎస్ఐపీ, పీఎఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 60 సంవత్సరాలు నిండిన, చనిపోయిన వారి పిల్లలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, కనీస వేతనం రూ.26 వేలు అమలు జరపాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని తదితర డిమాండ్లతో జరిగే ధర్నాలో నగరంలోని మున్సిపల్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీను, వాసు, భాస్కర్, దీవెన్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర-పొన్నూరు: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో పొన్నూరు మండలంలోని ములుకుదురు, మాచవరం గ్రామాలలో ఉపాధి హామీ కూలీల సభ్యత్వ నమోదు జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు తుంగా బాలస్వామి, నియోజకవర్గ కార్యదర్శి షేక్ గౌస్, గుర్రంకొండ సత్యానందం తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు మాట్లాడుతూ గతేడాది ఉపాధి కూలీ డబ్బులు ఇప్పటివరకు ఎకౌంట్లో జమ చేయలేదని పేర్కొన్నారు. ఈ ఏడాది చేసిన ఉపాధి పనులకు ఇప్పటికీ డబ్బులు జమ చేయలేదని తెలిపారు. పనులు జరిగే ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించకపోవడంతో కూలీలు ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. అలానే మండల స్థాయి అధికారులు పనుల పర్యవేక్షణ వైఫల్యం వలన సిబ్బంది మస్టర్లు తదితర వాటిపై నిర్లక్ష్యం వహించటం వలన ఉపాధి కూలీలు నష్టపోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఉపాధి కూలీల సమస్యలను ఏపీడి దృష్టికి కార్మిక సంఘ నాయకులు తీసుకువెళ్ళగా నిర్లక్ష్య సమాధానం చెప్పటం జరిగిందని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఉపాధి కూలీల సమస్యలను త్వరలో డ్రామా పిడి దృష్టికి తీసుకువెళతామని సమస్యలు పరిష్కరించకపోతే కలెక్టరేట్ ధర్నా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధి కూలీలు రాజు, మరియమ్మ, శ్రీరామ్, కోటేశ్వరమ్మ ,మేరీ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

జావెలిన్ త్రోలో హరిణికి బంగారు పతకం

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి కేంద్రీయ విద్యాలయ విద్యార్థిని పి.హరిణి అథ్లెటిక్స్‌లో బంగారు పతకం సాధించింది. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన అథ్లెటిక్స్ మీట్‌లో 12వ తరగతి చదువుతున్న హరిణి వచ్చే నెలలో నిర్వహించనున్న జాతీయ స్థాయి అథ్లెటిక్స్ మీట్‌కు ఎంపికైందని ఫిజికల్ డైరెక్టర్ బి.రవికుమార్ తెలిపారు. ప్రిన్సిపల్ కె.శ్రీకాంత్ మాట్లాడుతూ హరిణి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కోచ్ డి.అజయ్, తోటి విద్యార్థులు అభినందనలు తెలిపారు.

వాలీబాల్ టోర్నీలో కేవి సత్తా

రీజనల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్లో తెనాలి కేంద్రీయ విద్యాలయ విద్యార్థులు సత్తా చాటారు. ఈ నెల 16,17వ తేదీలలో బొల్లారం (హైదరాబాద్) రీజియన్‌లో ఉత్కంఠ భరితంగా సాగిన టోర్నీలో ప్రతిభ చూపి బాలికల విభాగంలో తృతీయ స్థానం సాధించారు. కె.క్లెన్సీ, బి.అనూష, జి.సాహితి, డి.పూజిత, టి.విన్సీ, టి.భార్గవి, జి.హిమశ్రీవిద్య, కె.హరిహంసికలను ప్రిన్సిపాల్ కె.శ్రీకాంత్, ఫిజికల్ డైరెక్టర్ బి.రవికుమార్, కోచ్ డి.అజయ్ అభినందించారు.

క్లౌడ్ కంప్యూటింగ్‌తో ఐటీ సేవలు సులభతరం!

విశాలాంధ్ర-గుంటూరు : క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా ఐటీ సేవలను సులభతరం చేయవచ్చని బెంగళూరులోని స్మార్ట్‌బ్రిడ్జ్ అకడమిక్ ఇనిషియేటివ్ డైరెక్టర్ యుక్తేష్ చింతమడాక అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మాటిక్స్ విభాగం, ఐబీఎమ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 'క్లౌడ్ యాప్ డెవలప్‌మెంట్ విత్ రెడ్‌హాట్ ఓపెన్‌షిఫ్ట్' అనే అంశంపై ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఇన్-పర్సన్ ఫ్యాకల్టీ బిల్డ్‌థాన్ ప్రోగ్రామ్‌ను ఘనంగా ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన యుక్తేష్ చింతమడాక మాట్లాడుతూ క్లౌడ్ కంప్యూటింగ్ అంటే ఇంటర్నెట్ లేదా ఇతర రిమోట్ సర్వర్ల ద్వారా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ సేవలను పొందడమన్నారు. ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే చాలు క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా ప్రపంచంలోని ఏమూలన ఉన్న డేటానైనా, సమాచారాన్నైనా, అప్లికేషన్ అయినా పొందవచ్చని తెలియజేసారు. ఈ విధానం ద్వారా సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ సేవలు పొందేందుకు అవసరమైన వ్యయం గణనీయంగా తగ్గుతుందన్నారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో నిష్ణాతులైన విద్యార్థులు క్లౌడ్ ఆర్కిటెక్ట్, క్లౌడ్ సెక్యూరిటీ స్పెషలిస్ట్, క్లౌడ్ డెవలపర్ లేదా క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజర్‌గా కెరీర్ ప్రారంభించవచ్చునని తెలియజేసారు. బెంగళూరులోని ఐబీఎమ్ సీఎస్ఆర్ అకడమియా మని మధుకర్ మాట్లాడుతూ క్లౌడ్ కంప్యూటింగ్ నైపుణ్యాలు నేర్చుకోవాలంటే విద్యార్థులకు ప్రాథమికంగా ప్రోగ్రామింగ్ గురించి తెలిసి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఇంచార్జి రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు తదితరులు పాల్గొన్నారు.

24న మున్సిపల్ కార్మికుల ధర్నా

విశాలాంధ్ర-గుంటూరు : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్, ది గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సంయుక్తంగా ఈ నెల 24న నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయా యూనియన్ల అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు, సోమి శంకరరావులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర సాక్షిగా, అప్పటి అసెంబ్లీలో వారి ప్రభుత్వం అధికారం చేపట్టగానే ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని, అప్పటివరకు సమాన పనికి సమాన వేతనం ఇస్తానని హామీ ఇచ్చారన్నారు. నేటికి అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సరములు గడిచిన సమాన పనికి సమాన వేతనం ఊసే ఎత్తడంలేదన్నారు. ఆయన ఇచ్చిన హామీకి విరుద్ధంగా ఔట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పక్కనపెట్టి కాంట్రాక్ట్ కార్మికుల్ని మాత్రమే పర్మినెంట్ చేస్తామని జీవో జారీ చేయడం ఔట్‌సోర్సింగ్ కార్మికులను వంచించడమేనని అన్నారు. ఇందుకు నిరసనగా నగరపాలక సంస్థ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించడానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. ఈ ధర్నాలో అన్ని విభాగాల కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

మానవత్వ సాయమే ఆపన్నులకు అండ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎన్నో సవాళ్ళు ముసురుతున్న విశ్వ సమాజానికి మానవతా సాయం ఆవశ్యకతను చాటి చెప్పేందుకు ఐక్య రాజ్య సమితి ప్రపంచ మానవతా దినోత్సవాన్ని నిర్వహిస్తుందని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి పేర్కొన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'మానవత్వంతోనే వికాసం'అనే అంశంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి మాట్లాడుతూ మానవత సాయం ఎంత అవసరమో కొవిడ్-19 ఉధృతి వేళ యావత్ ప్రపంచానికి అనుభవం అయిందన్నారు. మునుపెన్నడూ లేనంతగా ప్రపంచం ఇప్పుడు మానవత సాయం కోసం ఎదురు చూస్తుందని, తోటి పౌరులు, ప్రభుత్వాలు మానవత్వంతో చేపట్టే చర్యలే ఆపన్నులకు కొండంత అండ అని అన్నారు. విశ్రాంత అధికారి సీహెచ్ ప్రసాద్ మాట్లాడుతూ ఇరాక్‌లోని బాగ్దాద్‌లో హోటల్‌పై జరిగిన బాంబు దాడిలో 22 మంది అమాయక సేవామూర్తులు ప్రాణాలర్పించారని, ఇటువంటి దుశ్చర్యలను ఖండించిన ఐక్యరాజ్య సమితి అగస్టు 21 రోజును ప్రపంచ మానవత దినంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నం, సింగరయ్య, చంద్రయ్య తదితరులు ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి: అఖిలపక్షం

విశాలాంధ్ర-తాడేపల్లి : స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సాయంత్రం ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు సీపీఐ, సీపీఎం, టీడీపీ, వైసీపీ, జనసేన పార్టీలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశనికి వివిధ రాజకీయ పార్టీల నాయకుల తో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు పార్టీల నేతలు మాట్లాడుతూ కుంచనపల్లి ఆంధ్ర రత్న పంపింగ్ స్కీం పంట కాలువలో పరిసరాలలో వాడిన వ్యర్థపు మురుగునీరు కలవడం వలన కాలవ పూర్తిగా పూడుకుపోయి సాగు నీరుకు బదులు మురుగు నీరు పారడం వలన పంట పొలాలు దెబ్బతిం టున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రాతూరు నుండి గుండెమెడ, చిరావూరు, రామచంద్ర పాలెం, వీర్లపాలెం కొండూరు, అత్తులూరిపాలెంవరకు కృష్ణా నదికి దిగువన రిటైనింగ్ వాల్ నిర్మించి మురుగు సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. అనంతరం 9 మందితో సమస్యల పరిష్కారం కోసం కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో సీపీఐ తాడేపల్లి మండల కార్యదర్శి మునుసూర్ సుహాస్, సీపీఎం నాయకులు దోకిపర్తి రాజేంద్ర బాబు, పల్లె కృష్ణ, బత్తుల సంసోను, పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, పల్లపాటి సుబ్బారావు, వైసీపీ నాయకులు కాసినేడి బాజీ గంగాధరరావు, మేకల సాంబశివరావు, టీడీపీ చిర్రావూరు గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీని వాసరావు, తెలుగుదేశం నాయకులు పోకల పాములు, అక్కినేని సుబ్రమణ్యం, జనసేన నాయకులు శీర్ల లాల్చంద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్టేడియం, షాదీఖానా పరిశీలించిన మేయర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బీఆర్ స్టేడియం వెనుక ఉన్న 1500 గజాల నగరపాలక సంస్థ ఖాళీ స్థలాన్ని గుంటూరు తూర్పు నియోజకవర్గ మజ్లిసుల్ ఉలమా, జమైతుల్ ఉలమా గుంటూరు వారికి కేటాయించాలని ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, ముస్లిం మత పెద్దలు ఇటీవల నగరపాలక సంస్థలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో నగర మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మనోహర్‌నాయుడు, వైసీపీ తూర్పు నియోజకవర్గం మహిళా నాయకురాలు నూరి ఫాతిమా, బీఆర్ స్టేడియం, అంజుమన్ షాదీఖానా వెనుకాల ఉన్నటువంటి ప్రాంతాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా మా క్లయింటు అయిన గుంటూరు జిల్లా, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ ఏరియాలోని బేతపూడి గ్రామంలోని బాబూజీనగర్ గ్రామ కాపురస్తుడు **బేతపూడి భువన్, తండ్రి భాస్కరరావు గారి** నంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా.....

గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం, బేతపూడి పంచాయితీ గ్రామ నివాసి అయిన **బేతపూడి భువన్, తండ్రి భాస్కరరావు, ది. 15-08-2023వ తేదీన** బేతపూడి గ్రామం నుండి మంగళగిరి జిరాక్స్ నిమిత్తం వచ్చుచుండగా ఒరిజినల్ **పాస్‌పోర్టు నెం. V4308674** ఆటోలో జారిపోయినది. ఎంత వెదికిననూ దొరకలేదు. కావున ఎవరికైనను ఈ పాస్‌పోర్టు దొరికినయెడల మా క్లయింట్ సెల్ నెం. **8688657522**కు ఫోన్ చేయవలసినదిగా లేదా ఈ క్రింది తెలిపిన వారికి అప్పగించవలసినదిగా తెలియజేయుచున్నాము.

ప్రత్తిపాటి నవజీవన్, ఎమ్.ఎ., ఎల్.ఎల్.బి
ప్రత్తిపాటి పానకాలు, బి.ఎస్.సి., ఎల్.ఎల్.బి
అడ్వకేట్స్, మంగళగిరి,
సెల్ నెం. 9989301351.
మంగళగిరి,
తేది: 21-08-2023

పాస్‌పోర్ట్ పోయినది

బాపట్ల జిల్లా, అమృతలూరు మండలం, మూల్పూరు గ్రామం, డోరు నెం.2-147రు కాపురస్తులు **వడ్డేశ్వరపు చిన్నోడు గారి కుమారుడు వడ్డేశ్వరపు రవి కిరణ్ (సెల్ : 97034 57485)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం.**T4174814** ఒరిజినల్‌ను **ది.15-06-2023**న నా ఇంటి వద్ద నుండి మూల్పూరు సెంటర్‌కు ఫొటోస్టాట్ కోసం బైకుపై వెళ్లుచుండగా మార్గమధ్యలో పోయినది. సదరు పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు జిల్లా, తెనాలి మండలం, హాఫ్‌పేట గ్రామం, డోరు నెం.3-106రు కాపురస్తులు **పాల పూర్ణచంద్రరావు గారి కుమారుడు పాల వెంకట సాయి కుమార్ (సెల్ : 88851 51786)** అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం.**R9356520** ఒరిజినల్‌ను **ది.16-08-2023**న నా ఇంటి వద్ద నుండి తెనాలికి జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో పోయినది. సదరు పాస్‌పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

CHANGE OF NAME

I, **GANGA CHINA KUMARAIAH** (Old Name) S/o. **GANGA HANUMAIAH,** R/o. D.No.9-57, Ganapavaram Post, Nadendla Mandal, Palnadu District - 522619, Andhra Pradesh, have changed my name to **GANGA KUMARAIAH**. Hereafter my name is known as **GANGA KUMARAIAH.**

CHANGE OF NAME

I, **SHA MUNOHARMAL** (Old Name) S/o. **MITHALAL JI,** R/o. D.No.5-9-16, 2/8 Brodipet, Guntur - 522002, Guntur District, Andhra Pradesh, have changed my name to **SHA MANOHARMAL.** Hereafter my name is known as **SHA MANOHARMAL.**

GENERAL NOTICE

IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR

I.P. No. 15 / 2023

BETWEEN:
Orsu Keerthi, W/o. Srikanth, R/o. Door No.13-63-24, 1st Line, Lakshmipuram, Guntur City. ...Petitioner
And
R-1:Talapala Rama Krishna, S/o.Rama Rao, R/o.Door No.18-10-622, Ward No.4, 1/10, 1st Line Vidya Nagar, Guntur City.
R-2:Karanki Wilson,S/o.Ananda Rao, R/o.Door No.18-10-632, 4th Ward, 1st Line, Vidya Nagar,Guntur City.
R-3:Jagannadham Prasadu, S/o.Kaataiah, R/o.Near H.G.B.V. School, 1st Line, Erukala Colony, Macharla.
R-4:Thammisetty Naga Lakshmi, W/o.Mallikarjuna, R/o.Near Pariwar Bar,11th Ward, Santhi Nagar, Macharla Town, Palnadu District.
R-5:Yirla Udaya Kumari, D/o.Veerraju, R/o.11th Ward, Santhi Nagar, Macharla, Palnadu District.
R-6:Aaleti Ratna Kumari, W/o.Chinni, R/o.Beside lane of Z.P. Boys High School, 5th Ward, Suda Gunthala, Macharla Town, Palnadu District.
R-7:Maaaram Durga Janaki, W/o.Murali Krishna, R/o.Door No.12-2-344/1, 20th Ward, Macharla.,
R-8:Batthula Nagendram, W/o.Anjaneyulu, R/o.Door No.12-2-344/1, 20th Ward, Macharla.
R-9:G.Ravi Prasad, Lakshmi Sai Srinivasa Auto Finance, Opp. M.R.O. Office, N. Building, Main Road, Macharla Town.

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.ని దాఖలుచేయగా సదరు పిటీషన్‌పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొనవలసినదిగా శ్రీకోర్టువారు జనరల్‌నోటీసు నిమిత్తం ది.28-08-2023కి వాయిదావేసినారు.కావున ఆ రోజు ఉ॥గం॥10.30 ని॥లకు పైకోర్టువారి ఎదుట అక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారాగాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలువు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది : 28-08 -2023.

యస్.బి. శివ, పిటీషనరు తరుపు అడ్వకేట్
తెనాలి, గుంటూరుజిల్లా. సెల్: 9885551111

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన Piramal Capital & Housing Finance Ltd., Guntur వారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునదిఏమనగా, నాక్లయింటు వద్దకు గుంటూరుసిటీ, గోరంట్ల, డోర్.నెం.9-140 కాపురస్తుడు అబ్బు వెంకటేశ్వర్లు గారి కుమారుడు శ్రీనివాసరావు గారు ది.23-05-2022న దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయ ద.నెం.3797/2022 యస్.ఆర్.ఓ. కొరిటెపాడు ద్వారా వాడపల్లి శివరామారావు గారి కుమారుడు వెంకట శ్రీకాంత్ వగైరాలు గార్లవద్ద నుండి విక్రయం పొందియున్నారు. సదరు ఆస్తి వాడపల్లి శివరామారావు గారు విక్రయ ద.నెం.3635/1981గా యస్.ఆర్.ఓ. గుంటూరు ద్వారా క్రయంపొంది సర్వహక్కులతో అనుభవించుచూ మరణించినారని, సదరు శివరామారావుగారి భార్య రాజేశ్వరి కూడా మరణించి యున్నందున ఆయన ముఖ్య వారసులైన వాడపల్లి వెంకట శ్రీకాంత్ వగైరాలకు సంక్రమించినదని వారు మాత్రమే సర్వ హక్కులతో అనుభవించుచున్నానని చెప్పియున్నారు. అట్టి ఆస్తిని పైతెలిపిన విక్రయ ద.నెం.3797/2022 ద్వారా అబ్బు శ్రీనివాసరావుగారు కొనుగోలుచేసి సర్వ హక్కులతో అనుభవించుచున్నానని సదరు వాడపల్లి శివరామారావు గారి తాలూకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ లేదనితెలిపి ఋణముకొరకు నా క్లయింటును సంప్రదించియున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపై గానీ, మంజూరుచేయు ఋణముపైగానీ ఎవరి కైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 14 రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయవలెనని గడువు లోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచి ఆస్తిగా భావించి లోను మంజూరుచేయబడును మరియు గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు,వగైరాలు నాక్లయింటుహక్కులను బైండుచేయబడవు.
షెడ్యూలు:గుంటూరు డి॥ & సబ్.డి॥, ప్రస్తుతం కొరిటెపాడు సబ్.డి॥, జి.యం.సి. ఏరియాలో చేరిన గోరంట్ల గ్రామ డి.నెం. 63/3 య.5-51సెంట్లు మింజుమలి ప్లాట్ నెం.117, సమీప డోర్.నెం.11-139, చ.గ.266లు ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు.తూర్పు: ప్లాట్ నెం.118 స్థలము హద్దు, అ.40లు, దక్షిణం: ప్లాట్ నెం.126 స్థలము హద్దు, అ.60లు, పడమర: అ.30లు వెడల్పుగల రోడ్డు హద్దు, అ.40లు, ఉత్తరం: అ.30లు వెడల్పుగల రోడ్డు హద్దు, అ.60లు.

M/s.Kotamraju Law Associates,
D.No.87-142/1, Sambasiva Nagar, Lalpuram Road, Chuttugunta, Guntur. Cell :9490343123

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

దేశాభివృద్ధిలో రాజీవ్ సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-రెంటచింతల : దేశాభివృద్ధికి మాజీ ప్రధాని, దివంగత నేత రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయ మని మండల కాంగ్రెస్ సీనియర్ నేత కర్నాటి కోటయ్య అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన రెంట చింతలలో ప్రధాని రహదారి ప్రక్కన రాజీవ్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీని భావితరాలకు కానుకగా ఇచ్చి, దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. దేశంలో ప్రతిఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

సైడ్ కాల్వల్లో మురుగు తొలగించాలి

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ముటుకూరు ఎస్సీ కాలనీలోని సైడ్ కాల్వలో పేరుకుపోయిన చెత్తాచెదారం, మురుగు తొలగించాలని, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా బ్లీచింగ్, దోమల మందు పిచికారీ చేయించాలని దళిత బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుక్కమూడి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఎంపీడీవో కె.సమతావాణికి వినతిపత్రం అందజేశారు.

జీతాలు ఇప్పించాలని పారిశుద్ధ్య కార్మికుల వినతి

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రమైన దుర్గి గ్రామ పంచా యతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు రెండు సంవత్సరా లుగా జీతాలు ఇవ్వడం లేదని, జీతాలు ఇప్పించాలని తహశీల్దార్ జి.రమేష్ కుమార్‌ను వేడుకున్నారు. కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు జీతాలు ఇప్పించాలని వినతిపత్రం అందజేశారు. మీ సమస్యను ఎంపీడీవోకు తెలియజేస్తానని తహశీల్దార్ వారికి హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వేముల శ్రీనివాసరావు, కోటయ్య, నరసమ్మ, ఏసమ్మ తదితరులు ఉన్నారు.

డ్వాక్రా యానిమేటర్ల డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర-దుర్గి : గ్రామీణ ప్రాంతాలలోని మహిళలను ఆర్థికంగా, సామాజికంగా చైతన్యపర్చడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారి గడపకు చేర్చడంలో కీలకపాత్ర పోషిస్తున్నామని తమ సమస్యలను పరిష్కరించాలని వైఎస్సార్ క్రాంతి పథంలో పనిచేస్తున్న వీఓఏ(యానిమేటర్లు)లు డిమాండ్ చేశారు. 5జీ మొబైల్ సిమ్ ఇవ్వాలని, ప్రతి నెల రీచార్జీ చేయాలని, రూ.10 లక్షలు గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, వేతనం నేరుగా తమ అకౌంట్లలో వేయాలని, ఉద్యోగ భద్రత, హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, సీసీలు పదోన్నతి కల్పించాలని, కాల పరిమితి సర్క్యులర్ రద్దు చేయాలని, 2020 నుంచి కొత్తగా వచ్చిన వీఓఏలకు పెండింగ్ గౌరవ వేతనం జమ చేయాలని డిమాండ్లలతో కూడిన వినతి పత్రాలను సోమవారం తహశీల్దార్ రమేష్ కుమార్, ఎంపీడీవో సమతావాణి, ఎంపీపీ యేచూరి సునీత సాయి శంకర్, క్రాంతి పథం కార్యాలయం ప్రతినిధికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.పవిత్ర, బి.అనంతలక్ష్మీ, సిహెచ్ సంధ్యారాణి, కె.పృథ్వీరాజ్ కుమార్, ఎం.సాయి కృష్ణ, కె.భిక్షాలు, జంగా వెంకటేశ్వర్లు, డి.రామానుజమ్మ, ఆర్.దుర్గాబాయ్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణ మందు పిచికారీ చేయాలి

విశాలాంధ్ర-దుర్గి : మండలంలో దోమల బెడద తీవ్రంగా ఉందని, అన్ని గ్రామాల్లో దోమల నివారణ మందు ఫాగింగ్(దోమల మందు) చేయించాలని డీబీఎఫ్ జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డె మధుసూధనరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎంపీడీవో కె.సమతావాణికి వినతిపత్రం అందజేశారు.

కోదానయ్యకు ఘననివాళి

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు కోదానయ్య శనివారం మృతి చెందాడు. కోదానయ్య మృత దేహానికి సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. మశీదు మాన్యంలోని అతని ఇంటి వద్ద నుంచి తిమ్మాయిపాలెం రోడ్డులోని ముస్లిం ఖబరస్తాన్ వరకు పార్థివ దేహాన్ని జనజాగా ఒకరు భుజాలు ఒకరు మార్చుకుంటూ ఖబరస్తాన్ వరకు తీసుకువెళ్లి, అక్కడ మశీదులో నమాజ్ చదివి మట్టి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పట్టణ సిఐ సాంబశివరావు, యస్ఐ చెన్నకేశవులు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

9న జాతీయ లోక్ అదాలత్

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ నందు సెప్టెంబర్ తొమ్మిదవ తారీఖున నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి యు. రామ్మోహన్ తెలిపారు. నేషనల్ లోక్ అదాలత్ నందు రాజీపడదగిన సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మనోవర్తి కేసులు, బ్యాంకు కేసులు, వివాహ సంబంధ వివాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులు, రాజీ పడదగిన భూ వివాదాలు, విద్యుత్ తాగునీరు, టెలిఫోన్ వివాదాలు మొదలగు కేసులను రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. అలాగే వినుకొండ న్యాయస్థానం పరిధిలోని ఎవరైనా కక్షిదారులు కేసులు రాజీమార్గంలో పరిష్కరించుకోదలచినచో నేరుగా మండల న్యాయ సేవాధికార సంస్థ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనం వినుకొండ నందు నేరుగా సంప్రదించవచ్చునని న్యాయమూర్తి తెలిపారు.

2,3 తేదీల్లో జాబ్ మేళా

విశాలాంధ్ర-అమరావతి: సెప్టెంబర్ 2, 3 తేదీలలో భారత చైతన్య యువ జన పార్టీ(బీసీవై) పార్టీ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆర్కే యాదవ్ తెలిపారు. సోమవారం అమరావతిలో ఆయన జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరించారు. ఆర్కే మాట్లాడుతూ నిరుద్యోగులకు భృతి కల్పించేందుకు బీసీవై పార్టీ తరపు వివిధ ప్రవేటు కంపెనీలో పదో తరగతి పూర్తయి డిగ్రీ పీజీ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దృక్పథంతో బీసీవై పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. ఉద్యోగ యువత జాబ్ మేళాలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ ఐక్యవేదిక అధ్యక్షులు సుబ్రమణ్యం , శివరామకృష్ణ, బొడ్డు శ్రీను, బ్రహ్మం పాల్గొన్నారు.

అనధికారికంగా చెట్ల నరికివేత

విశాలాంధ్ర, తెనాలి : తెనాలి, దేవిచౌక్‌లో అనధికారికంగా దుకాణదారులు చెట్లను నరికివేస్తున్నారు. రోడ్లపై కొమ్మలు వేసి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారు. ఆ మార్గంలో వెళుతున్న వాహనదారులకు ఇబ్బందులు పడుతున్నా అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడడంలేదని స్థానికులు వాపోతున్నారు.

పర్యాటక కేంద్రంగా కొండవీడు అభివృద్ధికి చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర-నరసరావుపేట : కొండవీడు కోట ప్రాంతాన్ని పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి అన్నారు. హైకోర్టులో ఓ కేసు నిమిత్తం హాజరయ్యేందుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో యడ్లపాడు మండలం, కొండవీడు కోట ప్రాంతాన్ని సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పర్యటక పరంగా అక్కడికి వచ్చిన సందర్శకులతో కొద్ది సేపు ముచ్చటించారు. సందర్శకులు కొందరు కొండవీడు పర్యాటక ప్రాంతంలో చిన్నారుల కోసం ప్లే జోన్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని, సందర్శకుల కోసం క్యాంటీన్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. త్వరలోనే చిన్నారుల కోసం ప్లే జోన్, క్యాంటీన్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఉన్న వసతులతో పాటు, పర్యాటక ప్రాంతంలో ప్రజల అవసరాలకు తగినట్లుగా వసతులు కల్పించాల్సిన భాధ్యత మనపై ఉందని, సంబంధిత శాఖల అధికారులు వెంటనే ప్లే జోన్‌ను క్యాంటీన్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యాటక పరంగా కొండవీడు కోట ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు అధికారులంతా భాగస్వాములై పనిచేయాలని కలెక్టర్ అన్నారు. కొండవీడు కోట పర్యాటక ప్రాంతంలో ఇప్పటికే అవుట్ రైవల్ సొల్యుషన్స్ సంస్థతో చేసుకున్న ఒప్పందం మేరకు జరుగుతున్న పనులను పూర్తి చేయాలని సూచించారు. సెప్టెంబరు 27న ప్రపంచ పర్యాటక దినత్సవం ఉన్నందున సెప్టెంబరు 15 నాటికి ట్రెక్కింగ్, క్లైమ్బింగ్, రాక్ క్యాంబింగ్, బోటింగ్, నైట్ క్యాపింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. అటవీ శాఖ ద్వారా కొనసాగుతున్న సాహస క్రీడలు, ఇతర విన్యాసాల అభివృద్ధి తదితర అంశాలను అధికారులతో చర్చించారు. అటవీశాఖ జిల్లా అధికారి రామచంద్రరావు, యడ్లపాడు తహశీల్దార్, ఈఓపీఆర్‌డీ తదితరులు పాల్గొన్నారు.

యువగళం ఆనాటి ఎన్టీఆర్ పర్యటనలను తలపిస్తోంది: ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, లోకేశ్ యువగళం పాదయాత్ర జన ప్రభంజనం సృష్టిస్తూ.. ఆనాటి ఎన్టీఆర్ పర్యటనలను తలపిస్తోందని.. తరతరాలు గుర్తుండేలా యాత్ర సాగుతోందని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. యువగళం పాదయాత్రతో తెలుగుదేశం పార్టీకి 30-40 ఏళ్ల భవిష్యత్తుకు ఢోకా లేదనే నమ్మకం లోకేశ్ కల్పించారన్నారు. యువగళం టీడీపీను అధికారానికి చేరువ చేసిందని.. ప్రజల్లో ఒక నమ్మకం, కదలిక, విశ్వాసం తీసుకొచ్చిందని.. లోకేశ్‌కు సమస్యలు చెప్పుకుంటే పరిష్కారమవుతాయనే నమ్మకం ప్రజల్లో కల్పించారని ప్రత్తిపాటి తెలిపారు. చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పసి వాళ్ల దగ్గర నుంచి పండు ముదుసలి వరకూ ప్రతి ఒక్కరూ లోకేశ్‌ను అక్కున చేర్చుకుంటున్నారని.. విజయవాడలో వేకువజామున 4 గంటల వరకు వేచిచూసి యువనేతకు నీరాజనాలు పలికారని అన్నారు. గన్నవరంలో లోకేశ్ భారీ బహిరంగ సభ మరో ముందడుగు కాబోతుందని.. గన్నవరం సభ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. చంద్రబాబుది పీ4(పీపుల్, పబ్లిక్, ప్రైవేట్, పార్టనర్‌షిప్) విధానం అయితే సీఎం జగన్‌ది మాత్రం డీ4(దోపిడీ, దౌర్జన్యం, దుర్మార్గం, దొంగతనం) విధానమని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. పెల్లుబికుతున్న ప్రజాగ్రహాన్ని జీర్ణించుకోలేకే వైసీపీ భౌతికదాడులకు పాల్పడుతుందని.. పల్నాడు జిల్లా రెంటచింతల మండలం రెంటాలలో టీడీపీ కార్యకర్త సర్వారెడ్డిపై దాడే అందుకు ఉదాహరణ అన్నారు. మంత్రి రజినికి అనుకూలంగా లేక పోతే దాడులు చేయిస్తున్నారని... చందవరంలో వారికి వ్యతిరేకంగా ఉన్నవారిపై దాడి చేయించడం అత్యంత హేయమని అన్నారు. కరవు ఛాయలు అలుముకుంటున్నాయని వాతావరణ శాఖ నిపుణులు హెచ్చరిస్తున్నా సీఎం జగన్ మొద్దునిద్ర వీడటం లేదని ధ్వజమెత్తారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల దిశగా అత్యవసర(కంటింజెన్సీ) ప్రణాళికలను కూడా వైసీపీ ప్రభుత్వం సిద్ధం చేయలేదని ప్రత్తిపాటి మండిపడ్డారు.

క్రోసూరులో టీడీపీకి షాక్

విశాలాంధ్ర-పెదకూరపాడు : క్రోసూరు మండలంలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. దొడ్లేరుకు చెందిన సుమారు 25 కుటుంబాలు టీడీపీని వీడి వైసీపీలో చేరాయి. గుంటూరులోని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కార్యాలయంలో సోమవారం వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే కండువాలు కప్పి వారినీ పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, చేస్తున్న అభివృద్ధి పనులు నచ్చి ఎంతోమంది టీడీపీ నుంచి తమ పార్టీలో చేరుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. పార్టీలో చేరిన వారిలో దొడ్లేరు బూత్ కమిటీ కన్వీనర్ మార్కాపురపు కృష్ణ, మార్కాపురపు పద్మ, మార్కాపురపు బాబు, మార్కాపరుపు ఆంజనేయులు, మార్కాపరపు రమణ, మార్కాపురపు నాగరాజు, మార్కాపురపు రమాదేవి, మారెళ్ల సత్యమూర్తి, మారెళ్ల శౌరీలు, మార్కాపురపు విజయకుమార్‌తో పాటు ఎస్సీ వర్గానికి చెందిన గర్నెపూడి ప్రభావతి, గర్నెపూడి కిషోర్ బాబు, జడల కుమారి, జడల శేషయ్య, కంభంపాటి కృష్ణారావు, గడ్డిపరి నాగేంద్రం, గర్నెపూడి జ్యోతి, తాళ్లూరు కుమారి, వేమవరపు చిట్టిబాబు, వేమవరపు రత్నం, గర్నెపూడి స్వప్న, ముస్లిం సామాజిక వర్గానికి చెందిన షేక్ దరియాబి, షేక్ నబీమున్నీసా, షేక్ ఖాజాబి, షేక్ చాందిని, షేక్ సుభానిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈద సాంబిరెడ్డి, వైసీపీ నాయకులు శీనువాసరావు, గఫూర్, ఎంపీపీ కోటయ్య, నూతనపాటి వెంకటశివరావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో మునమాక, వడ్లమూడివారిపాలెం, రొంపిచర్ల, గోగులపాడు, కర్లకుంట, నల్లగార్లపాడు, మాచవరం గ్రామసచివాలయాలలో సోమవారం బాల్యవివాహాలపై అవగాహన సదస్సులు జరిగాయి. ఈ సదస్సులలో బాల్యవిహాహాలు కలిగే అనర్థాలు గురించి వివరించారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు వివాహం చేసుకునే మగవారికి 21 సంవత్సరాల వయస్సు, ఆడవారికి 18 సంవత్సరాల వయస్సు కలిగియుండాలని అన్నారు. వీటిని అతిక్రమించి బాల్యవివాహాల చేస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్లు కె.శశిదేవి, దేవిభాయి, అంగన్వాడీ టీచర్లు, గ్రామ సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయ సేవాధికార సంస్థ కార్యకలాపాలపై సమీక్ష

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సోమవారం జిల్లా కోర్టు ఆవరణలోని జిల్లా జడ్జి ఛాంబర్‌లో ప్రధాన జిల్లా స్పెషన్స్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వై వి ఎస్ బి జి పార్థసారథి జిల్లాలో న్యాయ సేవాధికార సంస్థ కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, డిఎస్ఎల్ఎ సెక్రెటరీ చంద్రమౌళీశ్వరి, డిఎస్ఎల్ఎ సభ్యులతో సమీక్ష నిర్వహించారు. నల్సా కార్యక్ర మంలో భాగంగా నిర్వహించే లోక్ అధాలత్ లు, లీగల్ ఎయిడ్ క్యాంపులు, బాధితు లకు నష్టపరిహారం చెల్లింపు తదితర అంశాలకు సంబంధించి ప్రధాన జిల్లా న్యాయ మూర్తి సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు అందించారు.

పెళ్లి కానుక అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి: ఎంటీఎంసి పరిధిలోని కుంచనపల్లి గ్రామంలో మారుమక సామియేలు కుమారుని వివాహ సందర్భంగా నూతన వధూవరులు స్రవంతి - ఏలీశ్వరరావు లకు టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పంపిన పెళ్ళికానుక మంగళ సూత్రంను టీడీపీ నాయకులు అందచేశారు. కార్యక్రమంలో కుంచనపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బిరుదుగడ్డ రమేష్,కుంచనపల్లి గ్రామ తెలుగు మహిళఅధ్యక్షురాలుదాశెట్టిఅరుణ, కోలంటి మేరమ్మ, మారుమాక శివ, బిరుదుగడ్డ లూర్దురాజు తదితరులు ఉన్నారు.

సీపీఐ బస్సు యాత్ర జయప్రదం చేయండి

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లాకు ఈ నెల 27వ తేదీన రానున్న సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు, అన్ని వర్గాల ప్రజలకు సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు పిలుపునిచ్చారు. బస్సు యాత్రకు సంబంధించిన వాల్ పోస్టర్లను సోమవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను చైతన్యపరిచేందుకు సీపీఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న బస్సు యాత్ర 27వ తేదీన పల్నాడు జిల్లా నరసరావుపేటకు చేరుకుంటుందని, ఈ సందర్భంగా సాతులూరు గ్రామం నుంచి బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. బస్సు యాత్రలో భాగంగా పెరిగిన ధరలు అనుగుణంగా సామాజిక పెన్షన్లను పెంచాలని కోరుతూ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో పట్టణంలో ముఖాముఖి కార్యక్రమం, భారీ రోడ్ షో నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి వైదన వెంకట్, ఉప్పలపాటి రంగయ్య, ఎస్కే చిన్న జాన్ సైదా, దుర్గయ్య, వెంకటేశ్వర్లు, చిన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గురజాల: అలివిగాని హామీలతో గద్దెనెక్కి అనేక ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలను పట్టిపీడిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు 'దేశాన్ని కాపాడండి-రాష్ట్రాన్ని రక్షించండి' అనే నినాదంతో భారత కమ్యూనిస్టు పార్టీ ఈ నెల 17న తలపెట్టిన బస్సు యాత్ర 27వ తేదీ పల్నాడు జిల్లా చేరుకుంటుందని, పల్నాడు జిల్లాలో జరిగే బస్సు యాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ హుస్సేన్ కోరారు. సోమవారం పట్టణంలోని మందపాటి నాగిరెడ్డి భవనంలో గల పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, స్టీల్ ప్లాంట్ కోసం గనులు కేటాయించి అక్కడి భూనిర్వాసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని రాష్ట్రానికి ప్రత్యేక హోదా అమరావతి రాజధాని జ్యోతి యువకులకు నూతన పరిశ్రమ ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని మహిళలు దళితులు గిరిజనులు మైనారిటీలపై జరిగే దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ బస్సు యాత్ర చేపట్టడం జరుగుతుందని హుస్సేన్ తెలిపారు. 27వ తేదీన పల్నాడు జిల్లా సాతులూరులో బస్సు యాత్రకు స్వాగతం పలికి పల్నాడు జిల్లాలోకి ఆహ్వానించేందుకు అందరూ సిద్ధం అవ్వాలని హుస్సేన్ కోరారు. అనంతరం జిల్లా కేంద్రం నరసరావుపేటలో రోడ్ షో, 27వ తేదీ సాయంత్రం వినుకొండలో జరిగే బహిరంగ సభలో పార్టీ నాయకులు, కమ్యూనిస్టులు, కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పట్టణ అధ్యక్షుడు అన్నపురెడ్డి పిచ్చయ్య, జక్కా సత్యం, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిలకలూరిపేట: యువత సమాజాన్ని ఆధ్యయం చేయాలని, దేశంలో జరిగే పరిస్థితులను ఆకలింపు చేసుకొని ప్రజాపోరాటాలకు సిద్ధం కావాలని సీనియర్ కమ్యునిస్టు పార్టీ నాయకులు, ప్రముఖ న్యాయవాది రావిపాటి వెంకటేశ్వరరావు (ఆర్వీ) పిలుపు నిచ్చారు. పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో చిలకలూరిపేట ఏరియా సమితి సమావేశం నిర్వహించారు. బస్సు యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్వీ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కులాల మధ్య, మత్యాలు, వర్గాల మధ్య చిచ్చు రాజేస్తుందని, ప్రజలు ఇటువంటి ప్రచారాలు, విభజించే కుట్రలపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రాన్ని రక్షించుకుందాం, దేశాన్ని కాపాడుకుందాం, అంటూ ఆగస్టు 27వ తేదీన చిలకలూరిపేట నియోజకవర్గంలోని సాతులూరు వద్ద బస్సు యాత్ర పల్నాడు జిల్లాలోకి ప్రవేశిస్తుందని, వద్ద పెద్ద ఎత్తున సీపీఐ నాయకులు, వివిధ వర్గాల ప్రజలు ఘన స్వాగతం పలకాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అరికట్టాలని ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విరమించుకొని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, పోలవరం ప్రాజెక్టును సత్వరమే పూర్తి చేయాలని, అమరావతినే రాష్ట్ర ఏకైక రాజధానిగా కొనసాగించాలని, ఏపీకి ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర, రాయలసీమలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సభలో పాల్గొన్న సీపీఐ ఏరియా కార్యదర్శి నాగభైరు రామసుబ్బాయమ్మ మాట్లాడుతూ యువజన, విద్యార్థుల ఉపాధి కల్పన కొరకు నూతన పరిశ్రమలు ఏర్పాటుతో పాటు రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. మహిళలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. పెరిగిన ధరలను అదుపులోకి తేవాలని కోరారు. సభకు వేలూరు పార్టీ అధ్యక్షుడు కందిమళ్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా, సర్పంచ్ బొంతా తిరుపతయ్య, వార్డు సభ్యుడు బొంతా నాగరాజు, నాయకులు పేలూరి రామారావు, సురభిరాజు, బొంతా భగత్ సింగ్ పాల్గొన్నారు.

ఫిర్యాదులు రీ ఓపెన్ కాకుండా చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజ కుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామి రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ లలిత, డిఆర్ఓ చంద్రశేఖర్ రావు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 178 అర్జీలను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్దీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. రీఓపెన్ అయిన పిటీషన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. సంబంధిత జిల్లా అధికారులు, మునిసి పల్ అధికారులు గ్రామ/వార్డు సచివాలయాలలో పనిచేస్తున్న సెక్రటేరియట్ సిబ్బందితో వారానికి ఒకసారి టెలి/వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలన్నారు. అందుకు సంబంధించిన మినిట్స్ ను జిల్లా కలెక్టరు కార్యాలయానికి తప్పక పంపాలన్నారు.

సీలింగ్ ఫ్యాన్లు వితరణ: కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా కెనరా బ్యాంక్ ద్వారా ప్రభుత్వ హాస్టలలో అమర్చేందుకు 100 సీలింగ్ ఫ్యాన్లను శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డికి అందించారు. కలెక్టర్ మాట్లాడుతూ కార్పొరేట్ సంస్థలు కూడా తమ సామాజిక బాధ్యతను గుర్తెరిగి మౌళిక సదుపాయాల కల్పనలో సహకారాన్ని అందించాలన్నారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులకు అభినందించారు. కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ కణ్ణన్, చీఫ్ మేనేజర్ శ్యామ్ సుందర్, ఎల్‌డిఎం మహిపాల్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

28న 'గద్దరన్న' సంస్మరణ సభ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గద్దరన్న సంస్మరణ సభ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 8న మధ్యాహ్నం 3గంటలకు స్థానిక శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రజా యుద్ధ నౌక 'గద్దరన్న' సంస్మరణ సభ (ధూమ్...ధామ్ కళా నివాళి)జరుగుతుందని హైకోర్టు న్యాయవాది వై.కోటేశ్వరరావు (వైకే)పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిర ప్రాంగణంలో గద్దర్ సంస్మరణ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైకే మాట్లాడుతూ ఈ నెల 28న జరిగే గద్దరన్న సంస్మరణ సభకు వీసీకే జాతీయ అధ్యక్షులు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ తిరుమావళవన్, సినీ దర్శకులు, నిర్మాత, నటులు ఆర్.నారాయణ మూర్తి, విమలక్క (అరుణోదయం), ప్రజాకవి జయరాజ్, కోటి (ప్రజా నాట్యమండలి)లు ముఖ్య అతిథులుగా రానున్నారని తెలిపారు. అలాగే ప్రజా గాయకులు పీవీ రమణ, పల్లె నర్సింహ, నూకతోటి శరత్, పాటల వెంకన్న, ఆర్.రాజేష్, కత్తి లెనినా తదితరులు పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పోస్టర్ ఆవిష్కరించిన వారిలో ఎస్.బ్రహ్మయ్య, ఎన్‌జే విద్యాసాగర్, పాగళ్ళ ప్రకాష్, జూపూడి శ్రీనివాసరావు, గంటా ప్రభుదాసు, కైలా జయసుధ, నల్లపు నీలాంబరం, యూ.గనిరాజు, తిప్పాబత్తిని గోవిందు, ఎన్.పోతురాజు, ఎన్.రాజకుమారి, సీహెచ్.రాజశేఖర్, శ్రీకాంత్, ముత్తయ్య, పీవీ రమణ, మంచాల జోసఫ్, దొడ్డా ప్రసాద్, యన్నం కోటేశ్వరరావు, తాడికొండ నరసింహారావు తదితరులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి: జేసీ

విశాలాంధ్ర-నరసరావుపేట : ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. నరసరావుపేట కలెక్టరేట్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్పందన హాల్‌లో సోమవారం జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమంలో ప్రజల నుంచి సమస్యలను స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 251 మంది ప్రజలు కలెక్టరేట్‌కు వచ్చి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా జాయింట్ శ్యామ్ ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, జిల్లా ఏఓ అనీల్ కుమార్‌లు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను తెలియజెప్పడానికి వచ్చిన ప్రజల కోసం పల్నాడు జిల్లా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ దాతలు ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా వారిని జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీని ప్రజలకు చేరువ చేసేందుకు కృషి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : ఏపీఎస్ ఆర్టీసీని ప్రయాణికులకు చేరువ చేసేందుకు కృషి చేస్తున్నట్లు డిపో మేనేజర్ రాంబాబు తెలిపారు. సోమవారం డిపో ఆవరణలో వివిధ అంశాల్లో ప్రతిభ చూపిన ఆర్టీసీ డ్రైవర్లు, కండెక్టర్లను అభినందించారు. ఆయన మాట్లాడుతూ తాను బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తయిందని, ఆర్టీసీ సిబ్బందికి, ప్రయాణికులకు చేరువయ్యేందుకు ప్రయత్నించానని వివరించారు. డిపోకు సంబంధించిన ట్రాఫిక్ గ్యారేజీ, ప్రయాణికుల ఇబ్బందులు, వీటన్నింటిపై మంచి ఫలితాలను ప్రయాణికులకు అందించాలని సూచించారు. ప్రతిరోజు ప్రయాణికులతో వివిధ గ్రామాలకు వెళ్ళటం, స్టేజిలో ప్రయాణికులతో మాట్లాడటం, ఉద్యోగులతో మాట్లాడటం ప్రయాణికులు ఇచ్చిన సలహాలను సేకరిస్తున్నామన్నారు. షెడ్యూల్స్‌ని రీ షెడ్యూల్ చేసి విజయవాడ చిలకలూరిపేట సర్వీస్ అన్నిటికి 28 నిమిషాల తేడాలో ప్రయాణికులు అనుగుణంగా సర్వీస్ అందిస్తున్నామన్నారు. పది సర్వీసుల్ని పునరుద్ధరించామన్నారు. కళామందిర్ చిలకలూరిపేట బస్టాండ్‌కు చార్జీ రూ.65లు ఉండగా పై అధికారుల అనుమతి తీసుకొని రూ.60లుగా మార్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బి.నాగేశ్వరరావు(డ్రైవర్), జె.సన్నిధి(కండక్టర్), జేబీ నాయక్(కండక్టర్)లను సత్కరించారు.

నేడు రెంటచింతలలో సీపీఐ సమావేశం

విశాలాంధ్ర-మాచర్ల : ఈ నెల 22న ఏరియా కౌన్సిల్ సమావేశం రెంటచింతల సీపీఐ కార్యాలయంలో జరగనున్నట్లు ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశానికి విధిగా నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల సెక్రటరీలు, కౌన్సిల్ సభ్యులు అందరూ హాజరుకావాలని ఆయన కోరారు. సమావేశంలో ఈ నెల 27న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ నేతృతంలో జరగనున్న బస్సు యాత్ర పల్నాడు జిల్లా నరసరావుపేటకు చేరుకోనున్న సందర్భంగా, కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా ప్రత్యేక ప్రణాళికను రూపొందించడం, రానున్న ఎన్నికల దృష్ట్యా ఐదు మండలాల పరిధిలో పార్టీని బలోపేతం చేయడం, బస్సు యాత్రకు నిధి సమీకరణ వంటి అంశాలపై చర్చిస్తారన్నారు. సమావేశానికి కౌన్సిల్ సభ్యులందరూ హాజరుకావాలని ఆయన కోరారు.

నోడ్యూస్ సర్టిఫికెట్ సాధనకు రైతుల ఇక్కట్లు

విశాలాంధ్ర-శావల్యాపురం: బ్యాంక్‌లో రుణాలు పొందాంటే ఇతర బ్యాంక్లలో ఎక్కడా రుణం లేనట్లుగా నోడ్యూస్ సర్టిఫికెట్ తేవాలని కొందరు బ్యాంకర్లు నిబంధనలు పెడుతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నోడ్యూస్ సర్టిఫికెట్ల కోసం రైతులు ఇతర బ్యాంక్‌ల వద్దకు వెళితే కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానంతో రైతుల ఆధార్ కార్డుతో ఏ బ్యాంక్ లోనైనా రుణం ఉందో లేదో తెలుసుకోవచ్చని, కానీ బ్యాంక్లో రుణం లేనట్లుగా మేమెందుకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కొందరు బ్యాంక్ మేనేజర్లు తిరస్కరిస్తుండడంతో రైతులకు ఏంచేయలో దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. సొసైటీ బ్యాంక్ లో కొత్తగా వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించక పోవడంతో రైతులు మార్జేజ్ రుణాలు పొందాలంటే బ్యాంక్ నింబధలన మేరకు ఇతర బ్యాంక్ లో నోడ్యూస్ సర్టిఫికెట్లు తేవాల్సి ఉంది. ఇతర బ్యాంక్ లో కూడా మార్టిగేజ్ రుణాలు పొందాలంటే సొసైటీ బ్యాంక్లో తీసుకొన్న రుణాల వివరాలు ఆన్లైన్లో కనిపించక పోతుండడంతో వారు కూడా నోడ్యూస్ సర్టిఫికెట్లు తేవాలని రైతులకు చెబుతున్నారు. స్థానిక స్టేట్ బ్యాంక్ నందు సిబ్బంది కొరత ఉండడంతో రోజూవారీ బ్యాంక్ లావాదేవీలతోనే సమయం సరిపోతుందని, నోడ్యూస్ సర్టిఫికెట్లు ఇవ్వాలంటే మరింత భారంగా మారిందని, అంతేకాకుండా నోడ్యూస్ కోసం వచ్చిన రైతులు సంయమనం పాటించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మేనేజర్ వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సొసైటీ బ్యాంక్ లో కూడా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏర్పాటు చేసి నోడ్యూస్ సర్టిఫికెట్లతో పని లేకుండా రుణాలు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

శివుని విగ్రహ వార్షికోత్సవ పూజలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద సోమవారం స్థానిక బీజేపీ నాయకులు మాదాల వెంకటేశ్వరరావు, వీరాంజమ్మ దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 51 అడుగుల శివుని విగ్రహం ప్రథమ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కేసరి, పులిహోర, దద్దోజనం ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ హేమమాలిని, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, బీజేపీ నాయకులు జగ్గారపు శ్రీనివాసరావు, మాదాల వెంకటకృష్ణ, శివాలయం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ భోగి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

LA.318/2022 O.S.264/2015

బిట్వీన్

1. మొక్కరాల వెంకటరావు
2. మొక్కరాలు అంజమ్మ మరియు 4 వగైరాలు

- పిటీషనర్లు/వాదులు

మరియు

1. మొక్కరాల శేషగిరిరావు మరియు 9 వగైరాలు

- రెస్పాండెంట్స్/ప్రతివాదులు

To

R7 చెరుకూరి మంగమ్మ @ అలివేలు మంగమ్మ, W/o. శ్రీనివాసరావు, R/o. రామాలయం బజారు, మాచర్ల (పో & మం)

- 7వ రెస్పాండెంట్/ప్రతివాది

పై నెంబరు పిటీషను నందు మీకుగల అక్షేపణలు తెలుపుకొనుటకు కోర్టువారు **ది. 29/8/2023వ తేదీన** వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు **ఉదయం గం॥10-30 ని॥లకు** మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరయి మీకుగల అక్షేపణలు తెలుసుకొనగలరు లేని యెడల సదరు పిటీషను మీ పరోక్షం నందు తీర్మానించబడును.

వాయిదా తేది:29/8/2023

కె.వి. నాగార్జున

పిటీషనర్లు/వాదులు తరపు న్యాయవాది

మహారాజశ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టునందు

O.S.No. 360/2021

Between:

ముప్పాళ్ళ రవి - వాది

మరియు

1. వడ్డెంగుంట దుర్గా భవాని
2. వడ్డెంగుంట శేష వాణి

- ప్రతివాదులు

టు,

వడ్డెంగుంట దుర్గా భవాని, W/o. లేటు చలపతి రావు

వయస్సు: 28 సం॥లు, హిందూ, గృహిణి,

నివాసము : రాజుగారి బిల్డింగ్, ఇండియన్ గ్యాస్ కంపెనీ ఎదురు, మండడి రోడ్, మాచర్ల టౌన్ మరియు మండలము, పల్నాడు జిల్లా

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు ప్రామిసరీ నోటు బాకీ వసూలు నిమిత్తము శ్రీ కోర్టు వారు పలుమార్లు కోర్టునుండి మరియు పోస్టల్ ద్వారా దావా సమన్లు పంపగా వాటిని మీరు తీసుకొని యుండలేదు. అందువలన శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపడమైనది. కనుక మీరు **ది. 21-09-2023 గురువారం ఉదయం 10-30 గంటలకు** శ్రీ కోర్టువారి ఎదుట ప్రత్యక్షంగా గానీ, లాయరుగారి ద్వారాగానీ శ్రీ వినుకొండ కోర్టు వారి ఎదుట హాజరు కావలసినదిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించటమగునని యిందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది : 21-09-2023

స్థలము : వినుకొండ.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

యనమదల శ్రీనివాసరావు

వాది తరుపు న్యాయవాది, వినుకొండ.

సెల్ : 9963524453

పత్తి పంటపై సస్యరక్షణ చర్యలు

విశాలాంధ్ర–పర్చూరు: పత్తి పంటపై సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని బాపట్ల వ్యవసాయ ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ సురేఖ రైతులకు సూచించారు. మండలంలోని నూతలపాడు వద్ద పత్తి పంటను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పత్తి పంటలో రసం పీల్చే పచ్చదోమ, తామర పురుగుల నివారణకు లీటరు నీటిలో డైఫెంథియురాన్ 1.25 గ్రాములను కలిపి పిచికారి చేయాలని తెలిపారు. జిల్లా వనరుల విభాగం వ్యవసాయ ఉప సంచాలకులు విజయ నిర్మల మాట్లాడుతూ రైతులు వేప నూనె 400 ఎంఎల్‌ను ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. పంటలో మెగ్నీషియం, బోరాన్ లోపం గుర్తించిన ఎడల మెగ్నీషియం సల్ఫేట్‌ను పిచికారి చేయాలని రైతులకు సూచించారు. పంటను పరిశీలిం చిన వారిలో ఏరువాక కేంద్రం సమన్వయకర్త ఎం ఓబయ్య, మండల వ్యవసాయ అధికారి ఎస్ రామ్మోహనరెడ్డి, వీఏఏ మధుమోహన్, రైతులు ఉన్నారు.

విత్తన స్వయం సమృద్ధి సాధనే లక్ష్యం

విశాలాంధ్ర–అద్దంకి : రైతులు విత్తన స్వయం సమృద్ధి సాధించడమే విత్తన పథకం లక్ష్యమని జిల్లా వ్యవసాయ ఉపసంచాలకులు విజయ నిర్మల అన్నారు. సోమవారం మండలంలోని శంఖవరప్పాడు రైతు భరోసా కేంద్రం నందు గ్రామ విత్తన పథకంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న ఏరువాక కేంద్రం బాపట్ల శాస్త్రవేత్త ఓబయ్య మాట్లాడుతూ 50శాతం రాయితీపై బిపిటి 5204 మూల విత్తనాలు అందించడం జరుగుతుందని ఇవి పండిన తరువాత మరలా మూడు సంవత్సరాలు ఇవే విత్తనాలను వాడుకోవచ్చన్నారు. శాస్త్రవేత్త సురేఖ మాట్లాడుతూ సూడో మోనాస్‌తో విత్తన శుద్ధి చేసు కోవాలని కోరారు. పచ్చిరొట్ట సాగు ద్వారా భూమిలో సేంద్రియ కర్బనం పెంపొందించుకోవచ్చన్నారు. ప్రతి రైతు ఈపంట నమోదు చేయిం చుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కె.ధనరాజ్ కోరారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వెంకటకృష్ణ,గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రియాంక,ఏఈఓ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దుర్గా ప్రసాద్

విశాలాంధ్ర - చీరాల రూరల్ : జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం చీరాల నియో జకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండ లంలోని తోటవారి పాలెం గ్రామానికి చెందిన తాటికొండ దుర్గా ప్రసాద్‌ను నియమిస్తూ ఉత్తర్వులను రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి,బాపట్ల జిల్లా అధ్యక్షులు శీలం వెంకటేశ్వర్లు అందించారు.ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర అధ్యక్షులు నీలూరి ఋషింగప్ప ఆదేశాలతో అధ్యక్షునిగా నియమించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.చేనేతరంగ సమస్యలపై పోరాటం చేస్తూ,సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. పలువురు చేనేతలు ఆయనకు అభినందనలు తెలిపారు.

సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠలో వేగేశన

విశాలాంధ్ర - బాపట్ల : మండలంలోని వెదుళ్లపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా, సాంప్రదాయబద్ధంగా జరుగుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీ వేగేశన నరేంద్రవర్మ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ముక్కమల శివ, గుడిపల్లి సాంబశివరావు, చెన్నుపాటి కిషోర్, సుబ్రమణ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అఖండ చేయూత

విశాలాంధ్ర - బాపట్ల : నడవలేక ఆపదలో ఉన్న మహిళలకు అఖండ ఫౌండేషన్ రూ. 20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కర్లపాలెం ఎంవీరాజుపాలెంకు చెందిన దొంతిబోయిన లక్ష్మీ తిరుపతమ్మకు రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయలవగా ఫౌండేషన్ అధ్యక్షులు విన్నకోట సురేష్, కళ్ళం హరినాథ రెడ్డిలు సోమవారం పరామర్శించి సాయం చేశారు.ఈ కార్యక్రమంలో అఖండ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వంగపాటి శివ, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, ఫౌండేషన్ సభ్యులు చల్ల రాజు, అనగాని శ్రీనివాస్ మూర్తి, ఆరుమళ్ళ సుధాకర్ రెడ్డి, చల్ల అఖిల్, సాయి, పిట్టు చంద్రశేఖర్ రెడ్డి, ఆట్ల హరి బాబు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాలలో రోగులకు ప్రత్యేక గదులు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని పొట్టి శ్రీరాములు ఏరియా హాస్పిటల్‌లో రోగుల సౌకర్యార్థం ప్రత్యేక గదులు అందుబాటులోకి వచ్చాయని అసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ కే.సిద్ధార్థ్ తెలిపారు. ప్రతి రూమ్‌కి ఎమర్జెన్సీ,డ్రెస్సింగ్ రూమ్,స్పెషల్ రూమ్,ఈసీజీ, మెడికల్ స్టోర్, ఎక్రే విభాగం, ఆపరేషన్ థియేటర్, లేబుల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.

పంట నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ఖరీఫ్ సీజన్లో పంట వేసే రైతులు పంట నమోదు చేయించుకోవాలని చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు.మండలంలోని తోటవారిపాలెం పంచాయితీలో ఖరీఫ్ పంట నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాల పరిధిలో పంట నమోదు కార్యక్రమం ప్రారంభమైందన్నారు.ఈ కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి సభ్యులు గందూరి వెంకట్రావు వ్యవసాయ సహాయకులు ప్రసన్న, మహిళా రైతు గందూరు సరస్వతి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని హాస్పిటల్స్‌పై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర – బాపట్ల రూరల్ : జిల్లా కేంద్రంలో ప్రైవేటు ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం 2010 ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రులు, డయాగ్నోస్టిక్స్, లేబరేటరీలు, క్లినిక్స్, ఇమేజింగ్ సెంటర్లు, సర్టిఫికెట్ లేకుండానే ఆస్పత్రులు నడుపుతున్నారని డీఆర్వో .కె. లక్ష్మి శివజ్యోతికి బీఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జి కొచర్ల వినయ్‌రాజు వినతిపత్రం సమర్పించారు.

ఆర్పీల చేతివాటం..

రుణమాఫీ పేరుతో బ్యాంకులు లూటీ

- బ్యాంకర్ల వేధింపులకు వ్యక్తి ఆత్మహత్యాయత్నం
- పేదల పేరుతో పెద్దలు రుణాలు తీసుకున్నారని ఆరోపణలు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మాలో అవినీతి రాజ్యమేలుతుంది. నిరక్షరాస్యులైన మహిళా గ్రూపు సభ్యులను టార్గెట్‌గా చేసుకొని యానిమేటర్లు చక్రం తిప్పారు. ఒకే గ్రూపు పేరుతో వివిధ బ్యాంకుల్లో లక్షలాది రూపాయల రుణాలు తీసుకొని, అధికార పార్టీ నాయకులకు ముట్ట చెప్పారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మూడు నెలల క్రితం మెప్మాలోజరిగిన అవినీతి బయటపడింది. అప్పటి నుండి సంబంధిత అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని భాది తులు ఆరోపిస్తున్నారు. తీసుకున్న రుణాలను చెల్లించక పోవటంతో 21వ వార్డుకు చెందిన గ్రూప్ మహిళ భర్త షేక్ కరీముల్లా బ్యాంకర్ల వేధింపులు తాళలేక ఆత్మహత్యాయత్నం చేశాడు. దీంతో ఒక్కసారిగా డ్వాక్రా గ్రూపు మహిళల్లో కలకలం రేగింది. తమ పేరులతో వివిధ బ్యాంక్‌లలో రుణాలు పొందిన ఆర్పీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వివరాల ప్రకారం మహిళలకు ఆర్థిక సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ (మెప్మా) అక్రమాలకు అడ్డాగా మారింది.జిల్లాలోని రేపల్లె పురపాలక సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న మెప్మా లో పనిచేస్తున్న యానిమేటర్లు స్వయం సహాయక సంఘా లను అడ్డుపెట్టుకుని బ్యాంకులను లూటీ చేశారు. మెప్మాలో ఆర్పీలుగా పనిచేస్తున్న పట్టణంలోని 21వ వార్డుకు చెందిన ఇద్దరు మహిళలు, మరో మహిళ సహకారంతో 2019 ఏప్రియల్ 11కు ముందు ఉన్న గ్రూపులను టార్గెట్ చేసుకుని రుణమాఫీ వస్తుందని రుణాలు ఇప్పించారు. మరి కొంత మంది నిరక్షరా స్యులతో మాట్లాడి వారికి ప్రత్యేక పొదుపు సంఘాలు ఉన్నప్పటికీ, మీకు ఒక్కొక్కరికి రూ. 5000 రుణాలు ఇప్పిస్తామని, తిరిగి కట్టవలసిన అవసరం లేదని నమ్మపలికి,వారిగ్రూప్ పేరుతో రూ. 10లక్షలు రుణాలు పొంది అనుకున్న ప్రకారం రూ. 5 వేలు ఇచ్చి పంపారు.ఈ తతంగంలో మెప్మాలో పనిచేస్తున్న సిబ్బంది సహకారంతో పాటు బ్యాంక్ అధికారుల హస్తం కూడా ఉంది. గుంటూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో 11 గ్రూప్‌లకు కలిపి సుమారు కోటి 15 లక్షల రూపాయల లింకేజీ రుణాలు తీసుకున్నారు. నిరక్షరాస్యు గ్రూప్ మహిళలను ఏమరపాటుకు గురిచేసి ఒక్కొక్క గ్రూపుకి రూ.10 లక్షలు,కొన్ని గ్రూప్‌లకు రూ.20 లక్షలు,మరి కొన్ని గ్రూపులకు రూ.6 లక్షలు రుణాలు తీసుకున్నారు. తీసుకున్న రుణాలు చెల్లించకపోవటం ఎన్నిసార్లు ఆర్పీ లకు ఫోన్ చేసినా స్పందించక పోవటంతో గ్రూపు సభ్యులకు నోటీసులు పంపటంలో అక్రమాలు వెలుగు చూశాయి. ఒకే మహిళా సంఘం పేరు జీడీసిసి బ్యాంకు లోను, కెనరా బ్యాంకు లోను ఉన్నాయి. ఒక బ్యాంకులో ఉన్న గ్రూపు మహిళల ఫొటోలకు,పేర్లు, చిరునామాలకు పొంతన లేకుండా ఉంది. నిజాంపట్నం, తాడేపల్లి, భీమవరం, అనకాపల్లి మరికొన్ని రూరల్ ప్రాంతాల చిరునామాలు, రేపల్లె పురపాలక సంఘంలో ఉన్న స్వయం సహాయక గ్రూపుల్లో ఉండటం విస్తుగొలుపు తుంది.ఉదాహరణకు జీడీసీసీ బ్యాంకు రేపల్లెశాఖలో రోషిణి, అప్సరా,అప్సని, షాహీన, బిస్మిల్లా, రామకృష్ణ, శ్రీ నాగేశ్వరి, తేజ, జరీనా, ఫైజుల్లా, మహిళ పొదుపు సంఘాల పేర్లు ఉన్నాయి. కెనరా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అగ్రికల్చర్ బ్రాంచ్ లోను, అవకతవకలు జరిగాయని బాధిత మహి ళలు ఆరోపిస్తున్నారు. పేద మహిళ లను అడ్డు పెట్టుకుని బ్యాంకుల ద్వారా అధికార పార్టీ నాయకుల అనుచరులు రుణాలు తీసుకున్నారని ఆరోపిస్తున్నారు. బ్యాంక్ సిబ్బంది మాత్రం మెప్మా వారు అటేస్టేడ్ చేశారు కాబట్టి రుణాలు మంజూరు చేశామని చెబుతున్నారు.అమాయక ప్రజలను మోసం చేసి రుణాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ నాయకులు సిహెచ్ మణిలాల్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే గ్రూప్ పేరుతో వివిధ బ్యాంక్‌లలో రుణాలు ఇప్పించిన వారిపైన,రుణాలు తీసుకున్నన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

ఆక్రమణలు తొలగించి స్థలం కేటాయించండి

ఎంపీ సిఫార్సు చేసిన చర్యలు శూన్యం

విశాలాంధ్ర - చీరాల : పంచాయతీలలో జరుగుతున్న రోడ్లు ఆక్రమణలను అధికారులు చిత్తశుద్ధితో అరికట్టాలని, గత 7 ఏళ్లుగా అంబేద్కర్ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని గవర్నర్ మెమో ఇచ్చిన నేటి వరకు అధికారులు స్థలం కేటాయించాలేదని ప్రజావేదిక రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి యేసురత్నం అన్నారు. తోటవారి పాలెంలో రోడ్ల ఆక్రమణ,అంబేద్కర్ భవన్ కి స్థలాన్ని కేటాయించాలని ప్రజావేదిక ఆధ్వర్యంలో తహసీల్దార్ ప్రభాకరరావుకు మండలాభివృద్ధి అధికారి నేతజికి సోమవారం వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ బండారు నాగేశ్వరరావు కాలనీలో రోడ్లు అక్రమిస్తున్నారని తక్షణమే తొలగించాలన్నారు. రంగారావు పేటలో సర్వే నంబర్ 798/2-3లో రోడ్డు ఆక్రమించి ఐదడుగుల పోల్స్ నాటారని,ఆ సర్వే నంబర్‌లో బాపట్ల ఎంపీ నందిగం సురేష్ అంబేద్కర్ విజ్ఞాన వికాస కేంద్రానికి 20 సెంట్లు స్థలం కేటాయించాలని సిఫార్సు చేయగా పంచాయతీ అప్రూవల్ ఇచ్చారన్నారు. ఎంపీ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఎండార్స్మెంట్‌ను తహసీల్దార్ కార్యాలయానికి పంపిన అధికారులు కాలయాపన చేస్తున్నారన్నారు. తోటవారిపాలెం అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి సర్వే నంబర్ 786-2 ఏహెచ్ఎఫ్‌లో 25 సెంట్లు స్థలం కేటాయించాలని గతంలో గవర్నర్ మెమో ఇచ్చారని స్థలం కేటాయించలే దన్నారు. ప్రభుత్వ స్థలాలు, అన్యాక్రాం తామైన అసైన్డ్ భూము లలో యథేచ్ఛగా నిర్మాణాలు చేపడుతున్నారని, దళితుల భవిష్యత్తు నిర్మాణానికి అంబేద్కర్ భవన్, అంబేద్కర్ విజ్ఞాన వికాస కేంద్రాల ఏర్పాటుకు స్థలం కేటాయించమంటే కాళ్లు అరిగేలా అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తుందన్నారు. అభివృద్ధి అంటే రోడ్లు పోయడమే కాదని వెనుకబడిన వర్గాలకు కనీస వసతుల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి.యు.సి.ఎల్ నాయకులు దుడ్డు విజయ సుందర్, సంఘమిత్ర సేవా సొసైటీ అధ్యక్షుడు గుమ్మడి సూర్య ప్రకాష్,అంబేద్కర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు చిరంజీవి, గుమ్మడి గాబ్రియేలు, గుమ్మడి ఏసోబు తదితరులు పాల్గొన్నారు..

శ్మశాన వాటికలకు స్థలం కేటాయించండి

విశాలాంధ్ర - చీరాల : స్వాతంత్ర్య భారతంలో నేటికి బహుజన బతుకుల్లో మార్పు రాలేదని,బ్రతికినన్నాళ్లు కష్టాలు పడిన బహుజనులు చావులో కూడా కన్నీరుపెట్టె, పరిస్థితులు తోటవారిపాలెం పంచాయతీలోఉన్నాయని దళిత బహుజనపార్టీ జిల్లాకార్యదర్శి షేక్ జిలాని అన్నారు. తోటవారిపాలెంలోని రంగారావుపేట,వీరయ్య నగర్,బండారు నాగేశ్వరరావు కాలనీ ప్రజలకు స్మశానవాటికలకు స్థలాలు కేటాయించాలని సోమవారం తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావుకు వినతిపత్రం సమర్పించారు.షేక్ జిలాని మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం అంబేద్కర్ నగర్లో,రంగరావు పేట, వీరయ్య నగర్‌లు కలసి ఉండేవని క్రమేణా జనాభా పెరుగుదలతో విడిపోయి రంగరావు పేట,విరయ్యనగర్లు ఏర్పడ్డాయన్నారు.రంగారావు పేట,వీరయ్య నగర్‌లో ప్రజలు ఎవరైనా మరణిస్తే సుమారు 5 కిలోమీటర్ల దూరం శవయాత్ర చేయాల్సిన దుస్థితిలో ప్రజలు ఉన్నారన్నారు.బండారు నాగేశ్వరరావు కాలనిలో షుమారు 650 కుటుంబాలు ఉంటే స్మశాననికి స్థలం లేక ఇపురుపాలెం స్ట్రెయిట్ కట్ కాలువ కట్టపై శవాలను పుడుస్తున్నారని,ఎన్నొకష్టాలు పడి మరణించిన ప్రజలకు దహన కార్యక్రమాలు చేసుకోవడానికి కూడా స్థలం లేదని,అర్ధరాత్రులు అక్రమార్కులు ఇసుకతో పాటు శవాలు కూడా తవ్వేస్తున్నారన్నారు.అధికారులు,పాలకులు చిత్తశుద్ధితో రంగారావు పేట,వీరయ్య నగర్,బండారు నాగేశ్వరరావు కాలనీల ప్రజలకు స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలనిఅన్నారు. ఈకార్యక్రమంలో షేక్‌అబ్దుల్‌ఖాదర్,షేక్ జిలానిబాషా,షేక్ నజీర్,ఇబ్రహీం,షేక్ బుజ్జి,నాయుడు, వెంకట్రావు, మహబూబ్ బాషా,అమీర్, రషీద్, షేక్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

మా స్థలం ఆక్రమించుకున్నారు.. రక్షణ కల్పించండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : మా స్థలాన్ని కొంతమంది అక్రమించి అడుగుతుంటే దౌర్జన్యం చేస్తున్నారని సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామానికి చెందిన చీదర్ల కొండయ్య, బెంజిమెన్, అంకాలు, సిపిఐ సీనియర్ నాయకులు జే బి శ్రీధర్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రంజిత్ భాషక వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కొండయ్య మాట్లాడుతూ 1943 సంవత్సరంలో సర్వేనెంబర్ 49/6 లో రెండున్నర సెంట్లు నివేశ స్థలాలు పూర్వీకులకు ప్రభుత్వం ఇచ్చిందని దానిలో మేము గుడిసెలు వేసుకుని నివాసం ఉంటున్నామన్నారు. చెరువుకు దగ్గరగా ఉండటం వలన నీటి చెమ్మతో ఇంట్లోనికి చేరడం వలన ఉండలేక తాత్కాలికంగా కారుమంచి రోడ్డులో కొన్ని ఏళ్ల నుండి నివాసం ఉంటున్నామన్నారు. ఈ నేపధ్యంలో మా స్థలాన్ని అక్రమించుకుని దౌర్జన్యం చేస్తున్నారని మాకు రక్షణ కల్పించాలని కలెక్టర్‌కు విన్నవించారు.

గృహప్రవేశానికి ఎమ్మెల్యే గొట్టిపాటి

విశాలాంధ్ర - మార్టూరు : ప్రముఖ వ్యాపారవేత్త ఏల్చూరి వీరయ్య కుమారుడు వెంకటేష్ నూతన గృహప్రవేశం నాకు అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సోమవారం హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కమ్మశివ నాగేశ్వరావు, కాకోలు వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలోకి అన్నం సతీష్

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ వైసీపీ తీర్థం పుచ్చుకునేందుకు ముహుర్తం ఖరారైంది. వైసీపీ అధినేత సీఎం జగన్మోహన్‌రెడ్డి సమక్ష్యంలో పార్టీలో చేరేందుకు సిద్ధమైయ్యారు. బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి నేతృత్వంలో ఈ నెల 26వ తేదీ 10:30 గంటలకు తాడేపల్లిలో సీఎం జగన్ క్యాంప్ కార్యాలయంలో అన్నం సతీష్‌తో పాటు పలువురు నియోజకవర్గ నేతలు పార్టీలో చేరనున్నారు. రెండుసార్లు టీడీపీ తరుపున పోటీ చేసిన అన్నం సతీష్‌ప్రభాకర్ రెండుసార్లు ఎమ్మెల్యే కోన రఘుపతి చేతిలో ఓటమి చెందారు. సతీష్ ఓటమి చెందిన అనంతరం ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్సీకి రాజీనామా వెంటనే చంద్రబాబు ఆయన తనయుడు నారా లోకేష్‌పై సతీష్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాడు. దీంతో తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానంటూ అప్పట్లో సతీష్ బహిరంగంగా ప్రకటించారు. అయితే నాలుగేళ్ల పాటు తన వ్యాపారాల్లో బీజీగా ఉన్న సతీష్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎటూ తిట్టిన పార్టీలోకి వెళ్లే అవకాశం లేకపోవటంతో వైసీపీ ఒక్కటే రాష్ట్రంలో ప్రత్యామ్నాయం కావటంతో వైసీపీలోకి సతీష్ చేరిక తప్పలేదు. తాను ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో ప్రత్యేక అభివృద్ధి పనులు చేశారనే పేరుంది. గత కొంతకాలంగా బాపట్లలో రాజకీయాల్లో సతీష్ లాంటి వ్యక్తి అవసరం అని చర్చ జరగుతుండటంతో రాజకీయాల్లోకి రావాలని నిశ్చయించుకున్నట్లు తెలిసింది. గత రెండు నెలలుగా వైసీపీ నేతలతో మంతనాలు చేసిన సతీష్ ఎట్టికేలకు చేరికకు ముహుర్తం ఫిక్స్ చేసుకున్నారు. అన్నం సతీష్ చేరిక బాపట్ల రాజకీయాల్లో ఎటువంటి పరిస్థితులకు దారితీస్తుందో అని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

రైతులకు తక్కువ ధరలలో నాణ్యమైన మందులు

విశాలాంధ్ర - మార్టూరు : రైతులకు నాణ్యమైన పురుగు మందులను తక్కువ ధరలలో అందించడమే మా లక్ష్యమని బెస్ట్ ఆగ్రో లైఫ్ లిమిటెడ్ లక్ష్యమని కంపెనీ ఇండియా హెడ్ బాలాజీ ప్రసాద్ అన్నారు.సోమవారం మార్టూరులోని ఇంటూరి ఫంక్షన్ హాల్‌లో రైతులకు మిరప,వరి,ప్రతి తదితర పంటలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో ఎన్నో బహుళ జాతి కంపెనీలు ఉన్నప్పటికీ మా బెస్ట్ ఆగ్రో కంపెనీ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రీజనల్ మేనేజర్ పలేటి తిరుపతి రాయుడు,గుంటూరు రిజనల్ మేనేజర్ వి.శ్రీనివాస రావు,మార్కాపురం రిజనల్ మేనేజర్ ఎం.ఎన్.చారి, మార్కెట్టింగ్ మేనేజర్ మందేశ్ తదితర కంపెనీ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ఒప్పంద అధ్యాపకుల పునరుద్ధరణ

విశాలాంధ్ర - బాపట్ల : డిగ్రీ కళాశాలలో ఒప్పంద అధ్యాపకుల పునరుద్ధరణకు కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆమోదించారు. ఒప్పంద అధ్యాపకుల పునరుద్ధరణపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. అనంతరం ఒప్పంద అధ్యాపకుల పునరుద్ధరణను ఆమోదిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బోధనలో లోపాలు లేకుండా పనిచేయాలని ఆయన సూచించారు. విద్యా ప్రమాణాలు పక్కాగా అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు పోస్టులు, ఎయిడెడ్ డిగ్రీ కళాశాలలో ఒప్పంద పద్ధతిపై 5 పోస్టులు భర్తీకి కలెక్టర్ ఆమోదం ముద్ర వేశారు. జిల్లా స్థాయి కమిటీ కన్వీనర్ వైఏజిసిడబ్ల్యుఏ కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిహెచ్ రవణమ్మ, అద్దంకి డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు మోహన్ రావు, బాపట్ల కళాశాల ప్రధానాచార్యులు కె మాల్యాద్రి పాల్గొన్నారు.

బోటు ప్రమాదంలో గల్లంతైన మృతదేహాలు లభ్యం

విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం హార్బర్ సమీపంలోని మొగ వద్ద ఆదివారం జరిగిన ఫైబర్ బోటు బోల్తాపడిన ప్రమాదంలో గల్లంతైన ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మెరైన్ పోలీసులు, స్థానిక పోలీసులతో పాటు గజ ఈతగాళ్లు సముద్రంలో గాలింపు చర్యలను ముమ్మరం చేసి సోమవారం సాయి వర్షిక (25), తన్విష్ కుమార్ (7), తరుణ్ ఈశ్వర్ (11 నెలల బాబు) మృతదేహాలను వెలికి తీసి బయటకు తీసుకొచ్చారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు నిజాంపట్నం ఎస్ఐ రమేష్ తెలిపారు. ప్రమాదంలో తల్లితో సహా ఇద్దరు పిల్లలు మృతి చెందడం దురదృష్టకరమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు విచారం వ్యక్తం చేశారు. బోటు బోల్తా పడిన ప్రాంతాన్ని సోమవారం అయన పరిశీలించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.50 వేలు రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎంపీ మోపిదేవి భరోసా ఇచ్చారు. సముద్రంలో వేటాడుతూ ప్రమాదం జరిగి మరణించే మత్స్యకారులకు ప్రభుత్వం రూ.10 లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పిస్తుందని ఎంపీ మోపిదేవి తెలిపారు. ఆయన వెంట వైసీపీ నాయకులు మోపిదేవి హరనాథ్ బాబు, జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, బోటు యూనియన్ ప్రెసిడెంట్ మోపిదేవి శ్రీనివాసరావు, తహశీల్దార్ నెహ్రూ బాబు, ఎఫ్డీఓ పి.సాయి సందీప్, ఎంపీటీసీ నాజర్ ఖాన్, కన్నా శ్రీను, మార్కండేయులు, సివిల్ - మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

విశాలాంధ్ర

బాపట్ల జిల్లా

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర - చీరాల రూరల్ : పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని రోటరీక్లబ్ ఆఫ్ చీరాల అధ్యక్షులు మామిడాల శ్రీనివాసరావు అన్నారు. రోటరీక్లబ్ ఆఫ్ చీరాల ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని దేశాయిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గం సముద్రతీర ప్రాంతం అయినప్పటికీ, సాయంకాలానికి చల్లదనం లేకుండా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని అధిక ఉష్ణోగ్రతలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారన్నారు. భూతాపం తగ్గించడం కోసం మొక్కలు విరివిగా పెంచాల్సిన అవసరం వుందన్నారు.మొక్కలు నాటడం మాత్రమే కాక వాటిని సంరక్షించే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చీరాల కృష్ణమూర్తి,పోలుదాసు రామకృష్ణ, డి.వి.సురేష్, పలివేటి మురళీ కృష్ణ, జి.వై.ప్రసాద్, డా.బాబూరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిరంజీవి ఫ్యాన్స్ సభ్యులు కిరణ్, బాలాజీ, కోటి తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి బానిసైన భర్తను కడతేర్చిన భార్య

హత్యకు సహకరించి మృతుడి తల్లి

విశాలాంధ్ర - యద్దనపూడి : మద్యానికి బానిసై తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న భర్తను తనపద్ధతి మార్చుకోవాలని ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో విసుగు చెంది, మృతుని భార్య, తల్లి కలసి కడతెరిచిన సంఘటన మండలంలోని యనమదల గ్రామంలో చోటు చేసుకున్నది.యనమదల గ్రామానికి చెందిన రాయి చెన్నయ్య (42) గత కొంతకాలంగా మద్యానికి బానిసై కుటుంబాన్ని పోషించకుండా చీటికిమాటికి ఇంటిలో తల్లితో, భార్యతో గొడవలు పడుతూ ఇబ్బందులకు గురిచేయటంతో విసుగుచెందిన తల్లి వెంకాయమ్మ,భార్య కవిత ఇద్దరు ఆదివారం నిద్రిస్తున్న చెన్నయ్యను తాడుతో గొంతుకు బిగించి హత్య చేసి, ఉరి వేసుకుని చనిపోయినట్లు స్థానికులకు చెప్పడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మార్టూరు సిఐ ఫిరోజ్,ఎస్ఐ అనూక్‌లు సంఘటన స్థలానికి చేరుకొని,మృతదేహాన్ని పరిశీలించగా మృతుడు మెడపై గాయాలు ఉన్నట్లు గుర్తించి అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని మార్టూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.మృతుడు చెన్నయ్య భార్యను తల్లిని పోలీసులు తమదైన శైలిలో విచారించగా తామే హత్య చేసినట్లు ఒప్పుకున్నారు.మృతునికి ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.

వడ్డెరల బహిరంగ సభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - చీరాల : ఆగస్టు 27న ఒంగోలులో జరుగే రాష్ట్రస్థాయి వడ్డెర, వడియ రాజుల బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల మల్లికార్జునరావు అన్నారు. సోమవారం స్థానిక విఠల్ నగర్‌లో వడ్డెర సంఘ పెద్దలను కలిసి మాట్లాడారు. సామాజిక అభివృద్ధి కోసం పాటుపడుతున్న వడ్డెరలను ప్రభుత్వంలో భాగస్వాములుగా చేయాలని రాజకీయ పదవులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బహిరంగ సభను కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వల్లెపు మురళి,వేముల విజయ్,చల్ల రవి,స్థానిక నాయకులు వల్లెపు శ్రీను,తన్నీరు బ్రహ్మయ్య, కుంచాల సుబ్బారావు,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సంస్కృత భాష కొనసాగించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : విద్యాసంస్థల్లో సంస్కృత భాషను కొనసాగించాలని డీఆర్వో రాజ్యలక్ష్మికి అంబేద్కర్ యువజన సేవ సంఘం కన్వీనర్ గుదే రాజారావు సోమవారం స్పందన సమయంలో అర్జీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాజారావు మాట్లాడుతూ సీఎం జగన్ సంస్కృత భాషపై ఎంతో అభిమానంతో తెలుగు అకాడమీని తెలుగు సంస్కృత అకాడమీగా మార్చి ఘనతను చాటుకున్నారని తెలిపారు.ఈ నెల 8వ తేదీన రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ విద్యాశాఖ అధికారులతో, ఉపాధ్యాయ సంఘాల నేతలతో కాంపోజిట్ కోర్సులను 2023-24 విద్యాసంవత్సరం నుండి రద్దు చేస్తున్నట్లుగా ప్రకటించడం సంస్కృత ఉపాధ్యాయులకు,సంస్కృతాభిమానులకు,నిరుద్యోగులకు,విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఆందోళన కలిగిస్తుందన్నారు. ప్రభుత్వంకు 11 భారతీయ సంస్కృతికి మూలాధారమైన సంస్కృతభాషా విజ్ఞానాన్ని, ప్రాధాన్యతను మరింతగా గుర్తించి పాఠశాల, కళాశాలస్థాయిలలో సుస్థిరమైన స్థానం కల్పించాలని డీఆర్వోను కోరారు.

పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే వితరణ

విశాలాంధ్ర - రేపల్లె : పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు.సోమవారం పట్టణంలోని రైలుపేటలో ఉన్న రామకృష్ణ విద్యానిలయం ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో బోధనాభ్యసన పరికరముల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థ రామకృష్ణ విద్యాపీఠం ఆదర్యంలో నడుస్తున్న పాఠశాల అభివృద్ధికి దాతలు సాయం అందించాలని కోరారు.తన వంతు సాయంగా పాఠశాల అభివృద్ధి కొరకు రూ. 1,50,000 చెక్కును పాఠశాల సిబ్బందికి అందచేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, టీడీపీ నాయకులు పాల్గొన్నరు.

ధృవీకరణ పత్రాలు తప్పనిసరి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఆటో డ్రైవర్లు వాహన ధృవీకరణ పత్రాలు తప్పనిసరిగా తమ వెంట ఉంచుకోవాలని పట్టణ ట్రాఫిక్ ఎస్సై సుధాకర్ తెలిపారు. పట్టణంలో సోమవారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి రైల్వే స్టేషన్ వద్ద ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చుశారు.అనంతరం ధ్రువీకరణ పత్రాలు సరిగా లేని మూడు ఆటోలను పోలీస్ స్టేషన్‌కి తరలించారు.